## స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ పై ఎమ్మెల్సీ తాతా మధు అనుచిత వ్యాఖ్యలు - తీవ్రంగా ఖండిస్తున్నాం

•అసెంబ్లీలో టీ-షర్టులు విప్పి బనియన్‌తో రావడం ఏం రాజకీయ సంస్కారం?

•టీపీసీసీ జనరల్ సెక్రటరీ నాగా సీతారాములు.



భద్రాద్రి కొత్తగూడెం / సుజాతనగర్ / సెప్టెంబర్ 8 / అక్షరం న్యూస్–:

టి పి సి సి పిలుపు మేరకు మంగళవారం కొత్తగూడెం నియోజకవర్గం, సుజాతనగర్ సెంటర్ నందు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నర్రా అజయ్ కుమార్ ఆధ్వర్యంలో తెలంగాణ అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ పై ఎమ్మెల్సీ తాతా మధు చేసిన అనుచిత వ్యాఖ్యలను తీవ్రంగా ఖండించిన టీపీసీసీ జనరల్ సెక్రటరీ నాగా సీతారాములు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... దళిత వర్గానికి చెందిన గడ్డం ప్రసాద్ కుమార్ రాజ్యాంగబద్ధమైన స్పీకర్ పదవిలో ఉన్నారని, అలాంటి గౌరవప్రదమైన పదవిలో ఉన్న వ్యక్తిపై అసభ్య పదజాలంతో మాట్లాడటాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని అన్నారు. రాజకీయ భేదాలు ఉండవచ్చు, ప్రభుత్వాన్ని విమర్శించవచ్చు, అయితే వ్యక్తిగత గౌరవాన్ని, స్పీకర్ పదవి ఔన్నత్యాన్ని కించపరిచేలా వ్యాఖ్యలు చేయడం ఏమాత్రం సమర్థనీయం కాదన్నారు. అసెంబ్లీలో టీ–షర్టులు విప్పి, బనియన్‌తో రావడం ద్వారా ప్రజలకు ఎలాంటి సందేశం ఇవ్వాలనుకుంటున్నారని ప్రశ్నించారు. ప్రజలకు ఆదర్శంగా నిలవాల్సిన ప్రజాప్రతినిధులే ఇలా వ్యవహరించడం సిగ్గుచేటని అన్నారు.

ఎమ్మెల్సీ తాతా మధు చేసిన అనుచిత వ్యాఖ్యలను వెంటనే వెనక్కి తీసుకుని, స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ కు బహిరంగంగా క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు.

ఈ కార్యక్రమంలో కొత్తగూడెం సొసైటీ చైర్మన్ మండే వీరహనుమంతరావు, జిల్లా జనరల్ సెక్రటరీ పైడా రాజేంద్రప్రసాద్, మాజీ ఏ ఎం సి చైర్మన్ రాంబాబు, మాజీ ఆత్మ కమిటీ చైర్మన్ బత్తుల వీరయ్య, సర్పంచుల సంఘం మండల అధ్యక్షులు కిన్నెర వెంకన్న, సర్పంచ్ లు వజ్జా రామారావు, గుగులోతు జానికిరామ్, శ్రీకాంత్, మాజీ సర్పంచ్ లు భద్రూ నాయక్, రాందాస్ నాయక్, ఏ ఎం సి డైరెక్టర్ అమ్రూ నాయక్, కోటేష్ నాయక్, శ్రీనివాస రావు, నరసింహారావు, ఎట్టి భాస్కర్, భుక్య మోహన్, గాజుల సీతారామయ్య, మండే శ్రీను, లింగం లక్ష్మయ్య, చల్లా నాగేశ్వరరావు, ఓర్సు ఉపేందర్, సిద్ధల నరేందర్, నునావత్ సంతోష్, చిట్లూరి సుధీర్ మరియు మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, యువకులు, అభిమానులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే శంకరయ్య వ్యాఖ్యలపై భగ్గుమన్న బారాస నేతలు

•ఎల్లారెడ్డి పోలీస్ స్టేషన్ లో షాద్ నగర్ ఎమ్మెల్యే పై ఫిర్యాదు



కామారెడ్డిజిల్లా/ఎల్లారెడ్డి/ సెప్టెంబర్ 8/ అక్షరంన్యూస్:

తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం తీరు మితిమీరి పోతుందని, మంత్రులు ఎమ్మెల్యేలు వారి యొక్క హద్దు లు దాటి, ఇష్టం వచ్చినట్లు మాట్లాడడం సరైనది కాదని బారాసా శ్రేణులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు.మంగళ వారం షాద్ నగర్ ఎమ్మెల్యే శంకరయ్య బారాస అధినేత కెసిఆర్ పై అనుచిత వ్యాఖ్యలు చేయడమే కాకుండా ఆ యన చావు కోరుకుంటున్నానని బహిరంగంగా ప్రకటిం చడం సిగ్గుచేటని అన్నారు. ఈ సందర్భంగా ఎల్లారెడ్డి ప ట్టణ కేంద్రంలోని స్థానిక పోలీస్ స్టేషన్ లో షాద్ నగర్ ఎ మ్మెల్యే శంకరయ్య పై ఫిర్యాదు చేశారు. అనంతరం ఎ ల్లారెడ్డి బారాస పట్టణ అధ్యక్షుడు ఆదిమూలం సతీష్ కుమార్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ఏర్పాటుకు కృ షి చేసిన కెసిఆర్ చావు కోరడం సరైన పద్ధతి కాదని దీని వలన కేసీఆర్ ప్రాణాలకు ముప్పు ఉందని ఆయన ఆం దోళన వ్యక్తం చేశారు. ఇలాంటి వ్యాఖ్యలను తెలంగాణ రాష్ట్ర ప్రజలు తీవ్రంగా ఖండిస్తున్నారని అన్నారు. కేసీ ఆర్ పై చేసిన వ్యాఖ్యలపై స్థానిక పోలీస్ స్టేషన్ లో ఫి ర్యాదు చేశామని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎల్లారెడ్డి సొసైటీ అధ్యక్షుడు ఏగుల నర్సింలు శ్రవణ్ కుమార్, సా యిలు, బబ్లు, నాగం రాజయ్య, ఇమ్రాన్, బర్కత్, అజ య్, పాండు, పృథ్వీరాజ్, అరవింద్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## గణేష్ వేడుకలను శాంతియుత వాతావరణంలో నిర్వ హించాలి



•గణేష్ మండపాల నిర్వాహకులతో సమన్వయ సమావేశం.

కామారెడ్డి జిల్లా/ఎల్లారెడ్డి/సెప్టెంబర్ 8/అక్షరం న్యూస్:

గణేష్ నవరాత్రి ఉత్సవాలను భక్తిశ్రద్ధలతో, శాంతియుత వాతావరణంలో జరుపుకోవాలని ఎల్లారెడ్డి ఆర్డీఓ ఆర్ ప్రభాకర్, ఎస్ డి పి ఓ శ్రీనివాసరావు అన్నారు. మంగళ వారం ఎంపిపి ఫంక్షన్ హాల్ లో గణేష్ మండపాల నిర్వ హకులతో సమన్వయ సమావేశాన్ని నిర్వహించారు.ఈ సమావేశానికి వివిధశాఖలకు చెందిన అధికారులు హాజ రయ్యారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ యెల్లా రెడ్డి సర్కిల్ పరిధిలో గణేష్ ఉత్సవాలను ప్రశాంతంగా, ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా, ని ర్వహించుకోవాలని సూచించారు. గణేష్ మండపాల ని ర్వాహకులకు ఈ సందర్భంగా పలు ముఖ్యమైన సూచ నలనతో పాటు భద్రతా చర్యలపై అవగాహన కల్పించా రు.గణేష్ ఉత్సవాలను శాంతి యుత వాతావరణంలో నిర్వహిస్తూ, పోలీస్, ఇతర శాఖల అధికారులకు నిర్వా హకులు పూర్తి సహకారం అందించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మునిసిపల్ చైర్మన్ పద్మ శ్రీకాంత్, సిఐ రాజారెడ్డి, ఎంపీడీవో తాహెరా బేగం, మునిసిపల్ కమిష నర్ జీవన్, విద్యుత్ డి ఈ ఈ విజయ సారథి, ఎస్ ఐ ఎ న్. రాజు, మునిసిపల్ కౌన్సిలర్లు, గణేష్ మండపాల ని ర్వాహకులు తదితరులు పాల్గొన్నారు.

## స్పీకర్ పై బీఆర్ఎస్ ఎమ్మెల్సీ తాతా మధు వ్యాఖ్యలు దారుణం

•-తాతా మధును అనర్హుడిగా ప్రకటించాలి

•-మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ కొత్తూరి మహేష్ డిమాండ్



చొప్పదండి/కరీంనగర్,సెప్టెంబర్ 08 (అక్షరం న్యూస్ )

తెలంగాణ శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ పై బీఆర్ఎస్ ఎమ్మెల్సీ తాతా మధు చేసిన నీచమైన, అనుచిత వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తున్నామని చొప్పదండి మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ కొత్తూరి మహేష్ పత్రికా ప్రకటనలో తెలిపారు.భారత రాజ్యాంగం కల్పించిన అత్యున్నతమైన పవిత్ర పీఠంపై ఆసీనులై ఉన్న దళిత బిడ్డ అయిన స్పీకర్ పై దొరల గడీ బానిస ఎమ్మెల్సీ తాతా మధు ఇష్టానుసారంగా నోరుపారేసుకోవడం బీఆర్ఎస్ పార్టీ దళిత వ్యతిరేక వైఖరికి, అహంకారానికి నిదర్శనమని మండిపడ్డారు.అధికారం కోల్పోయామనే అక్కసుతో దళిత నాయకత్వం ఎదుగుతుంటే చూసి ఓర్వలేక రాజ్యాంగ వ్యవస్థలను కించపరిచేలా మాట్లాడటం బీఆర్ఎస్ సంస్కారహీనతకు పరాకాష్ట అని అన్నారు. స్పీకర్ తల్లిని అవమానించేలా మాట్లాడటం అందరికీ జరిగిన అవమానంగా భావిస్తున్నామని, ముక్తకంఠంతో ఖండించాల్సిన అవసరం ఉందన్నారు.సభా ప్రాంగణంలో సభాపతిని, ఆయన కుటుంబ సభ్యులను అవమానిస్తూ మాట్లాడటం తీవ్రమైన నేరమని, ఇది కేవలం దళితులకు కాదు 4 కోట్ల ప్రజల ఆత్మగౌరవానికి జరిగిన అవమానమని, తెలంగాణ చరిత్రలో ఇది చీకటి రోజని అన్నారు. భారతదేశ చరిత్రలో ఏ చట్టసభల్లోనూ ఇలాంటి హేయమైన సంఘటన జరగలేదని పేర్కొన్నారు.సభా మర్యాదను కించపరిచిన ఎమ్మెల్సీ తాతా మధును వెంటనే అనర్హుడిగా ప్రకటించాలని, అసెంబ్లీకి రాకుండా ప్రోత్సహించిన ప్రతిపక్ష నేత కేసీఆర్ తక్షణమే క్షమాపణ చెప్పి రాజీనామా చేయాలని చొప్పదండి మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ కొత్తూరి మహేష్ డిమాండ్ చేశారు.

## యుడీఎఫ్ఐ నిధులతో సీసీ రోడ్డు నిర్మాణ పనులకు శ్రీకారం



కామారెడ్డి జిల్లా/ఎల్లారెడ్డి/సెప్టెంబర్ 8/అక్షరం న్యూస్:

ఎల్లారెడ్డి మునిసిపల్ పరిధిలోని 3వ వార్డులో రూ.70 లక్షల యుడీఎఫ్ఐ నిధులతో మంగళవారం సీసీ రోడ్డు నిర్మాణ పనులకు శ్రీకారం చుట్టారు. స్థానికఎమ్మెల్యే మ దన్ మోహన్ ప్రత్యేక కృషి, చొరవతో 3వ వార్డులో ప్రజ లకు మెరుగైన రహదారి సౌకర్యం కల్పించేందుకు ఈ ని ధులు మంజూరైనట్లు తెలిపారు. ఎన్నో రోజులుగా ఎదు రుచూస్తున్న సీసీ రోడ్డు నిర్మాణ పనులు ప్రారంభం కావ డంతో వార్డు ప్రజలు హర్షం వ్యక్తం చేశారు. ఎమ్మెల్యే కృ షితో పట్టణంలోని వివిధ వార్డుల్లో మౌలిక వసతుల అ భివృద్ధికి నిధులు సమకూరుతున్నాయని, ప్రజల అవస రాలకు అనుగుణంగా అభివృద్ధి పనులకు ప్రాధాన్యత ఇస్తున్నట్లు మున్సిపల్ అధికారులు తెలిపారు.సీసీ రో డ్డు నిర్మాణ పనులను నాణ్యతా ప్రమాణాలతో, నిర్ణీత గడువులో పూర్తిచేయాలని కాంట్రాక్టర్ కుసూచించారు. రోడ్డు నిర్మాణం పూర్తయిన అనంతరం స్థానిక ప్రజలకు రాకపోకల్లో మరింత సౌకర్యం కలగనుంది.ఈ కార్యక్ర మంలో మున్సిపల్ చైర్మన్ పద్మ శ్రీకాంత్, మున్సిపల్ క మిషనర్ జీవన్, ఏఈ వినోద్, మునిసిపల్ కౌన్సిలర్లు, కొ ఆప్షన్ మెంబర్లు, నాయకులు ప్రశాంత్ గౌడ్, శ్యామ్ సుం దర్, షేక్ ముజీబుద్దిన్, కాలనీ వాసులు తదితరులు పా ల్గొన్నారు.

## దళితుల ఆత్మగౌరవ సభను విజయవంతం చేయండి

•దళితబంధు సాధన సమితి హుజూరాబాద్ నియోజకవర్గ నాయకులు కొలుగురి నరేష్



కరీంనగర్/ జమ్మికుంట/ సెప్టెంబర్ 08/ అక్షరం న్యూస్:

హుజురాబాద్ పట్టణంలో బుధవారం రోజున జరగబోయేటువంటి దళిత బంధు బాధితుల ఆత్మగౌరవ సభను విజయవంతం చేయాలని దళిత బంధు సాధన సమితి ఇన్చార్జి కొలుగూరి నరేష్ కోరారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కాంగ్రెస్ పార్టీ హుజరాబాద్ నియోజక వర్గం ఇన్చార్జ్ వోడితల ప్రణవ్ బాబు ఆహ్వానిస్తున్నట్లు తెలిపారు. ప్రణవ్ బాబు ప్రత్యేక చొరవతోనే దళిత బందు లబ్ధిదారులకు న్యాయం జరుగుతుందని ప్రతి ఒక్క దళిత కుటుంబం కాంగ్రెస్ ప్రభుత్వానికి అండగా ఉంటుందని అన్నారు. కావున ప్రతి ఒక్క దళిత బంధు లబ్ధిదారుడు తప్పకుండా హాజరై ఇట్టి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని నరేష్ కోరారు.

## రెండవ వార్డులో ఎస్ ఐ ఆర్ నోటీసుల హియరింగ్

•ఓటర్లకు సహకరించిన డిసిసి ఉపాధ్యక్షుడు: మంచి ర్యాల విద్యాసాగర్.



కామారెడ్డి జిల్లా/ఎల్లారెడ్డి/సెప్టెంబర్ 8/అక్షరం న్యూస్: ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ ఎస్ఐ ఆర్ నో టీసుల హియరింగ్ ప్రక్రియలో భాగంగా, మంగళవారం మునిసిపల్ పరిధిలోని రెండవ వార్డ్ లోని పోచమ్మ ఆల య ఆవరణలో నిర్వహించిన ఎస్ ఐ ఆర్ హియరింగ్ ప్ర క్రియను డిసిసి ఉపాధ్యక్షుడు మంచిర్యాల విద్యాసాగర్ స్వయంగా పరిశీలించి ఓటర్లకు సహకరించారు.ఈ సం దర్భంగా ఆయన మాట్లాడుతూ నోటీసులు అందిన ఓ టర్లు తప్పనిసరిగాహియరింగ్ కు హాజరై బిఎల్ ఓ లకు అవసరమైన పత్రాలను అందజేయాలని సూచించారు. అనంతరం బిఎల్ఓలతో కలిసి ఓటర్లకు సూచనలు, స లహాలు అందిస్తూ, ఓటర్ల పత్రాలను పరిశీలిస్తూ, వారికి సహకరించారు. ఈ కార్యక్రమంలో బిఎల్ఓ రేఖ, స్వాతి, అనసూయ, కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

## స్పీకర్ పై అనుచిత వ్యాఖ్యలు చేసిన ఎంఎల్‌సి పై చర్యలు తీసుకోవాలి



కామారెడ్డి జిల్లా/ఎల్లారెడ్డి/సెప్టెంబర్ 8/అక్షరం న్యూస్:

రాష్ట్ర శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ పై అను చిత వ్యాఖ్యలు చేసిన బారాస ఎంఎల్ సి తాతా మధు ను వెంటనే అరెస్టుచేసి,ఆయన ఎంఎల్ సి, సభ్యత్వాన్ని రద్దుచేయాలని ఎల్లారెడ్డి మండల కాంగ్రెస్ పార్టీ నాయ కులు డిమాండ్ చేశారు. మంగళవారం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కురుమ సాయిబాబా ఆధ్వర్యంలో అం బేద్కర్ విగ్రహం వద్ద నిరసన కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాజ్యాంగ బద్ధమై న పదవిలో ఉన్న, స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ పై తాతా మధు చేసిన వ్యాఖ్యలను తీవ్రంగా ఖండించారు. ప్రజా స్వామ్య వ్యవస్థలో స్పీకర్ పదవికి అత్యంత గౌరవం, హోదా ఉంటుందని, అలాంటి ఉన్నత స్థాయిలో ఉన్న ద ళిత బిడ్డపై అవమానకర వ్యాఖ్యలు చేయడం సిగ్గుచేట ని మండిపడ్డారు. స్పీకర్ పై చేసిన వ్యాఖ్యలకు తాతా మధు వెంటనే బహిరంగ క్షమాపణలు చెప్పాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మునిసిపల్ చైర్మన్ పద్మ శ్రీకాంత్, మునిసిపల్ కౌన్సిలర్లు, కో ఆప్షన్ మెంబ ర్లు, వివిధ గ్రామాల సర్పంచులు, ఉపసర్పంచ్లు, గ్రామ అ ధ్యక్షులు, ఎన్ఎస్ యు ఐ నాయకులు, యూత్ కాంగ్రెస్ నాయకులు, యువకులు పార్టీ కార్యకర్తలు, సీనియర్ నాయకులు పాల్గొన్నారు.

## జమ్మికుంట పట్టణంలో పుట్టగొడుగుల్లా వెలుస్తున్న ప్రైవేటు ఆసుపత్రులు

•అన్ని అనుమతులతోనే ప్రారంభిస్తున్నారా? లేక రాజకీయ నాయకుల అండతోనా..




కరీంనగర్/జమ్మికుంట/సెప్టెంబర్ 08/అక్షరం న్యూస్ : జమ్మికుంట పట్టణంలో ప్రైవేటు ఆసుపత్రులు పుట్టగొడుగుల్లా వెలుస్తున్నాయి. ప్రతి వీధిలోనూ కొత్త కొత్త ఆసుపత్రులు, క్లినిక్ లు పుట్టుకొస్తున్న తీరు స్థానిక ప్రజలను ఆందోళనకు గురిచేస్తోంది.ఈ ఆసుపత్రులన్నీ అవసరమైన అనుమతులతోనే ప్రారంభిస్తున్నారా? లేక రాజకీయ నాయకుల అండదండలతోనా? ప్రభుత్వ అధికారుల అండతో నిబంధనలు పాటించకుండానే నడుపుతున్నారా? అనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయి.ఆసుపత్రి నిర్వహణకు అవసరమైన అనుమతులు, వైద్యుల అర్హతలు, మౌలిక సదుపాయాలు ఉన్నాయా? లేదా? అనే విషయంపై సంబంధిత శాఖ అధికారులు దృష్టి సారించాలని ప్రజలు కోరుతున్నారు.నిబంధనలకు విరుద్ధంగా నడుస్తున్న ఆసుపత్రులపై కఠిన చర్యలు తీసుకోవాలని, అనుమతులు లేని ఆసుపత్రులను గుర్తించి మూసివేయాలని ప్రజా సంఘాల నాయకులు డిమాండ్ చేస్తున్నారు.ప్రజల ఆరోగ్యంతో చెలగాటమాడే ఇటువంటి సంస్థలపై ప్రభుత్వం వెంటనే స్పందించి సమగ్ర తనిఖీలు చేపట్టాలని స్థానికులు విజ్ఞప్తి చేస్తున్నారు.

## పార్టీ బలోపేతం కోసం పనిచేయాలి



రాజన్న సిరిసిల్ల /ముస్తాబాద్ /సెప్టెంబర్ -08(అక్షరం న్యూస్ )

ప్రజా సమస్యల పరిష్కారం చేస్తూ కేంద్రప్రభుత్వ పథకాలు ప్రజల్లోకి తీసుకెళతు పార్టీ బలోపేతం కోసం ప్రతి ఒక్కరం పనిచేయాలనిబీజేపీ నాయకులు పిలుపునిచ్చారు.

భారతీయ జనతా పార్టీ ముస్తాబాద్ మండల శాఖ ఆధ్వర్యంలో మండల కార్యాలయం నందు కార్యవర్గ సమావేశం మండల అధ్యక్షుడు సొల్ల క్రాంతికుమార్ అధ్యక్షతన ఏర్పాటుచేశారు ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన జిల్లా ఉపాధ్యక్షులు మల్లారపు సంతోష్ రెడ్డి మాట్లాడుతూ, కేంద్రంలో ప్రధాని నరేంద్ర మోదీ నేతృత్వంలోని ఎన్డీఏ ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలను గ్రామీణ స్థాయిలో ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లాలని పిలుపునిచ్చారు. కార్యకర్తలే పార్టీకి ప్రాణపదమని, రాబోయే ఎన్నికలను దృష్టిలో ఉంచుకుని గ్రామ స్థాయిలో కమిటీలను బలోపేతం చేయాలని ఆయన కార్యకర్తలకు దిశానిర్దేశం చేశారు.ఈ సమావేశంలోకేంద్ర పథకాల ప్రచారం: వికసిత్ భారత్ సంకల్పంలో భాగంగా మోదీ ప్రభుత్వ పథకాలను ప్రతి ఇంటికీ చేరవేయడం.స్థానిక సమస్యలపై పోరాటం: స్థానిక ప్రజాసమస్యల పరిష్కారానికి బీజేపీ ఆధ్వర్యంలో వినతిపత్రాలు అందించడం, పోరాటాలు చేయడం.లాంటి పలు అంశాలు తీర్మానం చేసి అమోదించారు ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా ఉపాధ్యక్షులు శీలం రాజు, జిల్లా కౌన్సిల్ మెంబర్ మెరుగు అంజాగౌడ్, మాజీ అసెంబ్లీ కన్వీనర్ కరెడ్ల మల్లారెడ్డి బీజేపీ మండల ప్రధాన కార్యదర్శి ఎదునూరి గోపికృష్ణ,మండల ఉపాధ్యక్షులు చికోటి మహేష్,చిట్టినేని శ్రీనివాస్ రావు,మెంగని మహేందర్,వరి వెంకటేష్,చిగురు వెంకన్న,మీస స్వామి,దీటి సత్తయ్య, ఒరగంటి సత్యం,మర్గల వేణు, మీస కర్నాకర్,మల్లేశం, యాదగిరి,నర్సింలు, తిరుపతి, వినయ్,బూత్ కమిటీ అధ్యక్షులు, బీజేపీ సభ్యులు పాల్గొన్నారు.

## వినాయక చవితి వేడుకలను ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలి

- వినాయక మండపాల నిర్వాహకులు పోలీస్ శాఖ విద్యుత్ శాఖ లో తప్పనిసరిగా నమోదు చేసుకోవాలి.
- హుజురాబాద్ ఏసిపి.మాధవి, జమ్మికుంట మున్సిపాలిటీ చైర్మన్ ములుగు ప్రశాంత్ కుమార్ దిలీప్




జమ్మికుంట : జమ్మికుంట పట్టణ పరిధిలో రానున్న వినాయక చవితి పురస్కరించుకొని పోలీస్ స్టేషన్ లో వినాయక మండపాల నిర్వాహకులతో జమ్మికుంట పట్టణ సిఐ ఆధ్వర్యంలో సమావేశం ఏర్పాటు చేశారు ఈ సమావేశంలో పాల్గొన్న హుజురాబాద్ ఏసిపి మాధవి మున్సిపల్ చైర్మన్ మొలుగు ప్రశాంత్ కుమార్ దిలీప్ మాట్లాడుతూ వినాయక చవితి వేడుకలను ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలని, పట్టణ పరిధిలో ఏర్పాటు చేయనున్న మండపాల నిర్వాహకులు పోలీస్ స్టేషన్ లో విద్యుత్ కార్యాలయంలో తప్పకుండా నమోదు చేసుకోవాలని సూచించారు. నిర్వాహకులు తమ మండపాల వద్ద తగు జాగ్రత్తలు తీసుకోవాలని కోరారు. నవరాత్రులలో ప్రత్యేక పూజలు నిర్వహించి, గణనాథుని నిమజ్జన ఊరేగింపును త్వరగా ప్రారంభించాలని, అందరూ తమ తమ గణనాథుని దర్శించుకునేలా చూడాలని, సంతోషకరమైన వాతావరణంలో నిమజ్జనం పూర్తయ్యేలా చూడాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో మండల తహశీల్దార్ గడ్డం సుధాకర్, కమిషనర్ గుట్టల మల్లికార్జున స్వామి, మున్సిపాలిటీ వైస్ చైర్మన్ ముంతాజ్ అలీ జావేద్, పారిశుధ్య తనిఖీ అధికారి ఇల్లందుల రమేష్ , విద్యుత్ శాఖ సహాయ ఇంజనీర్, ఇతర అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## జమ్మికుంట మున్సిపాలిటీలో జరిగిన భారీ అవినీతి పై విజిలెన్స్ , ఏసిబి అధికారులు తీరుపై అనుమానాలు వ్యక్తంచేసిన బిజెపి నాయకులు



కరీంనగర్/ జమ్మికుంట/ సెప్టెంబర్ 08/ అక్షరం న్యూస్: జమ్మికుంట మున్సిపాలిటీలో జరిగిన భారీ అవినీతి పైన విజిలెన్స్ ఏసీబీ అధికారుల తీరుపై అనుమానాలు ఉన్నాయని బిజెపి నాయకులు అన్నారు. జమ్మికుంట పట్టణ అధ్యక్షులు కొలకాని రాజు ఆధ్వర్యంలో మున్సిపల్ లో జరిగిన అవినీతి పై పాత్రికేయుల సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా కొలకాని రాజు, జిల్లా పరిషత్ మాజీ చైర్మన్ కనుమల్ల విజయ, మాజీ మున్సిపల్ చైర్మన్ శీలం శ్రీనివాస్ మాట్లాడుతూ జమ్మికుంట మున్సిపల్ లో జరిగిన అవినీతిని స్థానిక ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి ఎందుకు ఖండించడం లేదని, ఇప్పుడు అధికారంలో ఉన్న కాంగ్రెస్ నాయకులు ప్రణవ్ బాబు పట్టించుకోకుండా ఏం చేస్తున్నారని ప్రశ్నించారు,కౌన్సిల్ తీర్మానం లేకుండా కింది స్థాయి అధికారులు నిధులు దుర్వినియోగం చేసినట్లయితే, దానికి కమిషనర్, మున్సిపల్ చైర్మన్ ప్రత్యక్షంగా లేదా పరోక్షంగా బాధ్యులు అవుతారని, మున్సిపాలిటీ నిధులకు కమిషనర్ చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ (సీఈవో) గా వ్యవహరిస్తారని , తీర్మానం లేని బిల్లులు, అక్రమ చెల్లింపులు లేదా ఫండ్ విడుదలపై నిఘా పెట్టడం కమిషనర్ ప్రాథమిక విధి.అప్పటి కమీషనర్, చైర్మన్ లకి తెలియకుండా కోట్ల రూపాయల నిధులు దుర్వినియోగం అయ్యే అవకాశం లేదని, వారిపై చర్యలు తీసుకోకుండా కింది స్థాయి సిబ్బంది పై చర్యలు తీసుకోవడంలో ఏసీబీ, విజిలెన్స్ అధికారులపై అనుమానాలు వ్యక్తం చేశారు, కోట్ల రూపాయల అవినీతి పై విజిలెన్స్ అధికారులు విచారణ పేరుతో ఆరునెలల పాటు కాలయాపన చేసి కొండను తవ్వి ఎలుకను పట్టినట్లు ఉందని ఎద్దేవా చేశారు, కేవలం 32 లక్షల రూపాయలు మాత్రమే రికవరీ చేయాలని, కింది స్థాయి సిబ్బందిని బాధ్యులు చేయడం ద్వారా అప్పటి కమీషనర్, చైర్మన్ లకి విజిలెన్స్ అధికారులకు ఏమైనా లోపాయికారీ ఒప్పందం కుదిరిందా అని అనుమానం వ్యక్తం చేశారు,జమ్మికుంట మున్సిపాలిటీలో జరిగిన భారీ ప్రజాధనాన్ని దుర్వినియోగం చేస్తూ మున్సిపాలిటీని అవినీతి కూపంగా మార్చితే ఊరుకునేది లేదని తక్షణమే ఈ నిధుల దుర్వినియోగంపై ప్రభుత్వం, కలెక్టర్ స్పందించి బాధ్యులపై చర్యలు తీసుకోకపోతే బిజెపి పట్టణ శాఖ ఆధ్వర్యంలో మున్సిపల్ ఆఫీస్ ముందు పెద్ద ఎత్తున ధర్నా, ముట్టడి కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు.ఈకార్యక్రమంలో జిల్లా ఓబిసి అధ్యక్షులు ఆకుల రాజేందర్, బచ్చు శివన్న, కైలాసకోటి గణేష్, రాచపల్లి ప్రశాంత్, ఆడువాల శ్రీధర్, కేస స్వరూప, గరెపల్లి నిరూపరాణి, ఆకుల తిరుపతి, పల్లపు రవి, కొండ్లె నగేష్, గంగాభవాని, పుల్లూరి ప్రశాంత్, రాయబారపు సురేష్, బల్సుకూరి రాజేష్, శ్రీవర్తి అఖిల్, అప్పాల రవిందర్, ముకుందా సుధాకర్, యాంసాని సమ్మయ్య, పోలు వెంకటేష్, నెల్లి రాజు, సమ్మిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట వారోత్సవాలను విజయవంతం చేయండి

- సీపీఎం మండల కార్యదర్శి జక్కుల రమేష్ యాదవ



కరీంనగర్/ జమ్మికుంట/ సెప్టెంబర్ 08/ అక్షరం న్యూస్;

తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటం భూస్వామ్య, దొరల పెత్తనానికి వ్యతిరేకంగా సాగిన చారిత్రాత్మక పోరాటమని ఆయన సిపిఎం పార్టీ మండల కార్యదర్శి జక్కుల రమేష్ యాదవ్ అన్నారు. సిపిఎం పార్టీ మండల కమిటీ సమావేశం స్థానిక పార్టీ కార్యాలయంలో నిర్వహించారు ఈ సందర్భంగా రమేష్ యాదవ్ మాట్లాడుతూ చిట్యాల ఐలమ్మ వర్ధంతిని పురస్కరించుకొని ఈ నెల 10వ తేదీ నుండి 17వ తేదీ వరకు నిర్వహించనున్న తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట వారోత్సవాలను విజయవంతం చేయాలని రమేష్ పిలుపు ఇచ్చారు.కమ్యూనిస్టుల నాయకత్వంలో పేద ప్రజలకు తెలంగాణలో 10 లక్షల ఎకరాల భూమి పంపిణీ చేసిన ఘనత కమ్యూనిస్టులకే దక్కుతుందని పేద ప్రజలకు న్యాయం జరుగుతుందన్నారు

ఈ కార్యక్రమంలో బైక్ ర్యాలీలు, వివిధ రూపాల్లో కార్యక్రమాలు 17వ తేదీ ముగింపు రోజున సభ నిర్వహించడం జరుగుతుందన్నారు దీనిని అన్ని రైతులు, కార్మికులు, ప్రజలు, పెద్ద సంఖ్యలో పాల్గొని వారోత్సవాలను విజయవంతం చేయాలని ఆయన కోరారుఈ కార్యక్రమంలో దండిగారి సతీష్, వడ్లూరి కిషోర్, తాటి కంటి రంజిత్ కుమార్, తూర్పాటి నాగరాజు, కొప్పుల మహేష్ పాల్గొన్నారు.

## కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అమలు చేయాలి

- బిఆర్ఎస్ నాయకురాలు మాజీ కౌన్సిలర్ పొనగంటి. విజయ మల్లయ్య



కరీంనగర్/హుజురాబాద్/, సెప్టెంబర్ 08/అక్షరం న్యూస్: బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో చేపట్టిన చలో అసెంబ్లీ కార్యక్రమంలో ఆ పార్టీకి చెందిన మాజీ మహిళ మంత్రులు, మంత్రులు ఎమ్మెల్యేల పట్ల పోలీసులు అసభ్యకరంగా వ్యవహరించిన తీరును నిరసిస్తూ హుజురాబాద్ లో నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా నిరసన కార్యక్రమంలో పాల్గొన్నజమ్మికుంట మాజీ కౌన్సిలర్ బిఆర్ఎస్ నాయకురాలు పొనగంటి విజయ మల్లయ్య మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అమలు చేయాలని కోరుతూ ప్రజాస్వామ్యబద్ధంగా ఆందోళన చేస్తున్న నాయకులు, మహిళా కార్యకర్తల పట్ల పోలీసులు దురుసుగా ప్రవర్తించడం దారుణమన్నారు. పోలీసు వ్యవస్థను ప్రభుత్వం తన చేతిలో కీలుబొమ్మగా మార్చుకుందని ఆరోపించారు.శాంతియుతంగా నిరసన తెలిపే హక్కును కాలరాయడం రాజ్యాంగ విరుద్ధమని, బాధ్యులైన పోలీసు అధికారులపై వెంటనే చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా చూడాలని కోరారు.ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ఎల్‌నినో సవాళ్లకు మల్బరీ సాగుతో చెక్

- నీటి పొదుపుతో అధిక ఆదాయం సాధించాలి...
- మండల వ్యవసాయ అధికారి పద్మ..



హన్మకొండ జిల్లా/భీమదేవరపల్లి/సెప్టెంబర్ 08/అక్షరం న్యూస్:-

ఎల్‌నినో ప్రభావంతో వాతావరణ మార్పులు, నీటి కొరత వంటి సవాళ్లు ఎదురవుతున్న నేపథ్యంలో రైతులు తక్కువ నీటితో సాగు చేయగల వాతావరణ అనుకూల పంటలపై దృష్టి సారించాలని జిల్లా నోడల్ అధికారి సంజీవరెడ్డి సూచించారు. మల్బరీ సాగుతో పాటు శాస్త్రీయ పద్ధతుల్లో పట్టు పురుగుల పెంపకం చేపట్టి తక్కువ నీటి వినియోగంతో మెరుగైన దిగుబడులు అధిక ఆదాయం సాధించవచ్చని తెలిపారు.భీమదేవరపల్లి మండలం కొత్తపల్లిలో మంగళవారం 'మేరా రేశం-మేరా అభిమాన్ 2.0 కార్యక్రమంలో భాగంగా రైతులకు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. కేంద్ర పట్టు మండలి తెలంగాణ రాష్ట్ర పట్టు పరిశ్రమ శాఖల సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో సుమారు 70 మంది రైతులు మహిళలు, యువత పాల్గొన్నారు.ఈ సందర్భంగా జిల్లా నోడల్ అధికారి సంజీవరెడ్డి మాట్లాడుతూ..వాతావరణ మార్పులను దృష్టిలో పెట్టుకుని రైతులు నీటి వనరులను పొదుపుగా వినియోగించుకోవాలని అన్నారు. మల్బరీ సాగు పట్టు పరిశ్రమ ద్వారా స్థిరమైన ఉపాధి ఆదాయం పొందే అవకాశాలు ఉన్నాయని రైతులు ఆధునిక సాంకేతికతలను అందిపుచ్చుకుని సాగులో ముందుకు సాగాలని సూచించారు.మండల వ్యవసాయ అధికారి పద్మ మాట్లాడుతూ..రైతులు ప్రస్తుత వాతావరణ పరిస్థితులకు అనుగుణంగా పంటల ఎంపిక చేసుకోవాలని సూచించారు. తక్కువ నీటితో సాగు చేసే పంటలపై అవగాహన పెంచుకోవడంతో పాటు నీటి పొదుపు పద్ధతులను పాటించాలని అన్నారు. మల్బరీ సాగుతో పంట ఉత్పత్తితో పాటు పట్టు పురుగుల పెంపకం ద్వారా అదనపు ఆదాయం పొందే అవకాశం ఉందని రైతులు సంబంధిత శాఖల అధికారుల సూచనలు శిక్షణలను సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. సాగులో ఆధునిక పద్ధతులను పాటించడం ద్వారా పెట్టుబడి వ్యయాన్ని తగ్గించుకుని ఆదాయాన్ని పెంచుకోవచ్చని పేర్కొన్నారు.సీఎస్‌బీ-సీఎస్ఆర్టీఐ మైసూరు శాస్త్రవేత్త డా. వజ్రమ్మ మాట్లాడుతూ మల్బరీ సాగులో శాస్త్రీయ పద్ధతులను పాటించడం ద్వారా తక్కువ నీటితోనూ మంచి దిగుబడులు సాధించవచ్చని తెలిపారు. పట్టు పురుగుల పెంపకంలో పరిశుభ్రత సరైన ఉష్ణోగ్రత తేమ నియంత్రణతో పాటు చీడపీడలు వ్యాధుల నివారణపై రైతులు ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూచించారు. ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించుకుంటే పట్టు పరిశ్రమలో నాణ్యమైన ఉత్పత్తితో పాటు మెరుగైన ఆదాయం పొందవచ్చని వివరించారు.కార్యక్రమంలో రైతులకు నీటి పొదుపుతో మల్బరీ సాగు శాస్త్రీయ పద్ధతుల్లో పట్టు పురుగుల పెంపకం ఆధునిక సాంకేతికతలు చీడపీడలు-వ్యాధుల నివారణ తదితర అంశాలపై అవగాహన కల్పించారు. అనంతరం స్థానిక సర్పంచ్ మేకల వెంకన్నను శాలువాతో సత్కరించారు.ఈ కార్యక్రమంలో జిల్లా నోడల్ అధికారి తిరుపతిరెడ్డి, పట్టు పరిశ్రమ అధికారి మల్లయ్య, ఏఈఓ క్రిసోలైట్, సర్పంచ్ మేకల వెంకన్న, ఉపసర్పంచ్ ఎన్. రవీందర్ తదితరులు పాల్గొన్నారు

## ఆరవ వ వార్డులో సీసీ రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన

జనగామ జిల్లా/ రఘునాథపల్లి/( అక్షరం న్యూస్) సెప్టెంబర్ 08:

మండలంలోని ఇబ్రహీంపురం గ్రామంలోని 6వ వార్డులో సీసీ రోడ్డు నిర్మాణ పనులను జిల్లా గ్రంథాలయ చైర్మన్ మారుజోడు రాంబాబు, జిల్లా ఉపాధ్యక్షులు లింగాల జగదీష్ చందర్ రెడ్డి, గ్రామ సర్పంచ్ పోకల శ్రీనివాస్ లు,ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామ అభివృద్ధిలో భాగంగా చేపట్టిన ఈ సీసీ రోడ్డు నిర్మాణంతో వార్డు ప్రజలకు మెరుగైన రాకపోకల సౌకర్యం కలగడంతో పాటు, వర్షాకాలంలో ఎదురయ్యే ఇబ్బందులు తొలగనున్నాయి.ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు మాసంపల్లి లింగాజీ, కోళ్ల రవి గౌడ్, మండల అధ్యక్షులు గాదె మహేందర్ రెడ్డి, ఉప సర్పంచ్ చింత నరేష్, గ్రామ శాఖ అధ్యక్షులు మేడిపల్లి నరేష్, గ్యార నాగరాజు, మాటూరి పోశెట్టి, పండుగ నవీన్ గ్రామ ప్రజలు, నాయకులు తదితరులు పాల్గొన్నారు



## అనుచిత వ్యాఖ్యల పట్ల భారీ ర్యాలీ



జనగామ జిల్లా/ రఘునాథపల్లి/( అక్షరం న్యూస్) సెప్టెంబర్ 08:

స్టేషన్ ఘనాపూర్ నియోజకవర్గంలో ఎమ్మెల్యే కడియం శ్రీహరి ఆదేశాల మేరకు అసెంబ్లీ ఆవరణలో స్పీకర్ గడ్డం ప్రసాదు పై ఎమ్మెల్సీతాత మధు అనుచిత వ్యాఖ్యలు చేసినందుకు నిరసనగా మంగళవారం శివాజీ విగ్రహం నుండి అంబేద్కర్ సెంటర్ వరకు భారీ ర్యాలీ నిర్వహించడం జరిగిందిఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ చైర్మన్ మారుజోడు రాంబాబు, జిల్లా ఉపాధ్యక్షులు లింగాల జగదీశ్ చంద్ర రెడ్డి, రఘునాథపల్లి మండల పార్టీ అధ్యక్షులు గాదె మహేందర్ రెడ్డి, రాష్ట్ర నాయకులు మాసంపల్లి లింగాజీ, జిల్లా నాయకులు కోళ్ల రవి, రఘునాథపల్లి మండల ఉపాధ్యక్షులు కావటి భాస్కర్ యాదవ్ ,మండల ప్రధాన కార్యదర్శి లోనే శ్రవణ్ కుమార్ జిల్లా యూత్ అధ్యక్షులు బోనాసి క్రాంతి, జిల్లా నాయకులు మేకల నరేందర్, జిల్లా కార్యదర్శి నామాల బుచ్చయ్య, మండల ఉపాధ్యక్షులు కొలిపాక మల్లేష్, మార్కెట్ డైరెక్టర్లు తోటకూర రమేష్, సిదేశ్ ఓబీసీ మండల అధ్యక్షులు శివప్రసాద్, మండల కార్యదర్శి గడ్డమీద కిరణ్ గౌడ్,మండల నాయకులు కర్ణ అశోక్ జాఫర్ గూడెం గ్రామ సర్పంచ్ శగా సురేష్, మండల్ సోషల్ మీడియా ఇంచార్జ్ ఎదునూరి భరత్, జాఫర్ గూడెం గ్రామ శాఖ అధ్యక్షులు కుర్ర రాజేష్ గౌడ్, శగా రవి, మండల నాయకులు పాల్గొన్నారు

## సిరిసిల్లకు తెలంగాణ పబ్లిక్ స్కూల్ మంజూరు పట్ల హర్షం - ఎన్ ఎస్ యూ ఐ వర్కింగ్ ప్రెసిడెంట్ మిడిదొడ్డి భాను కుమార్



రాజన్న సిరిసిల్ల /ముస్తాబాద్ /సెప్టెంబర్ - 08(అక్షరం న్యూస్ )

రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలో తెలంగాణ పబ్లిక్ స్కూల్ నిర్మాణానికి రూ. 10.63 కోట్ల పనులకు అనుమతి మంజూరు చేస్తూ ఉత్తర్వులు జారీ చేసినందుకు తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి కి జిల్లా ఎన్ ఎస్ యూ ఐ నియోజకవర్గ కన్వీనర్ మిడిదొడ్డి భాను కుమార్ తెలిపారు.

రాష్ట్రంలో ప్రభుత్వ విద్యారంగాన్ని మరింత బలోపేతం చేసే దిశగా, విద్యార్థులకు మెరుగైన మౌలిక వసతులు కల్పించి, ప్రీ-ప్రైమరీ నుండి 12వ తరగతి వరకు నాణ్యమైన విద్యను ఆధునిక సదుపాయాలతో అందించాలనే లక్ష్యంతో కాంగ్రెస్ ప్రభుత్వం ముందుకు సాగుతోందని ఆయన అన్నారు. ఇందులో భాగంగానే టీజీఎంఎల్ నిధులతో పాఠశాలలో అవసరమైన మౌలిక సదుపాయాలు, విద్యార్థులకు అనుకూలమైన అభ్యసన వాతావరణం ఏర్పాటు కానుంది.అన్నారు సిరిసిల్ల జిల్లాకు పబ్లిక్ స్కూల్ మంజూరు కోసం ప్రత్యేక చొరవ తీసుకున్న ప్రభుత్వ విప్, వేములవాడ శాసనసభ్యులు ఆది శ్రీనివాస్,సిరిసిల్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కె.కె. మహేందర్ రెడ్డి రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్ , జిల్లా మంత్రులకు కృతజ్ఞతలు తెలిపారు. సీఎం రేవంత్ రెడ్డి గారి నాయకత్వంలో కాంగ్రెస్ ప్రభుత్వం పేద విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందిస్తోందని, భవిష్యత్తులో సిరిసిల్ల విద్యా రంగంలో మరింత అభివృద్ధి చెందుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు.

## ఈ నెల 10న చలో హైదరాబాదు మహా ధర్నాను విజయవంతం చేయండి.

●టా ప్ర కరీంనగర్ జిల్లా శాఖ అధ్యక్షుడు చందుపట్ల జనార్ధన్ పిలుపు



కరీంనగర్/ హుజురాబాద్/ సెప్టెంబర్ 08/ అక్షరం న్యూస్:

ఈ నెల 10న చలో హైదరాబాద్ మహా ధర్నా కార్యక్రమానికి టీజీ ఈ జేఏసీ పిలుపు ఇచ్చిన సందర్భంగా హుజురాబాద్ పట్టణంలోని తెలంగాణ ఆల్ పెన్షనర్స్ అండ్ రిటైర్డ్ పర్సన్స్ అసోసియేషన్ కార్యాలయంలో టా ప్ర హుజురాబాద్ యూనిట్ అధ్యక్షుడు భారత ప్రభాకర్ అధ్యక్షతన సన్నాహక సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న టాప్రా కరీంనగర్ జిల్లా శాఖ అధ్యక్షులు చందుపట్ల జనార్ధన్, గౌరవాధ్యక్షులు కట్ట నాగభూషణ చారి మాట్లాడుతూ ఉద్యోగ, ఉపాధ్యాయ, పెన్షనర్ల నూతన పి ఆర్ సి జూలై 2023 నుండి అమలు,పెండింగ్ డి ఏ ల విడుదల,సిపిఎస్ రద్దు ఓపిఎస్ అమలు,పెన్షనర్ల పెండింగ్ బిల్లుల మంజూరి,నూతన ఈ హెచ్ ఎస్ విధానము ఏర్పాటుతో పాటు ఇతర సమస్యల పరిష్కారానికి సంబంధించి టి జి ఈ జెఎసి ఈ నెల 10న తలపెట్టిన చలో హైదరాబాదు మహాధర్నాను విజయవంతం చేయుటలో ప్రతి ఒక్కరూ బాధ్యత వహించాలని కోరి నారు.ఉద్యోగ, ఉపాధ్యాయ,పెన్షనర్లు తమ సమస్యల పరిష్కారం కొరకు గత నెల 27న అన్ని జిల్లా కేంద్రాలలో ధర్నా కార్యక్రమాలు నిర్వహించినప్పటికీ,రాష్ట్ర ప్రభుత్వం ఏమాత్రం కదిలి రాకుండా నిమ్మకు నీరెత్తినట్టుగా ఉండడం సరైన పద్ధతి కాదని ఆందోళన వ్యక్త పరచినారు.ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే తమ సమస్యల పరిష్కారం కొరకు స్పందించాలని లేనిచో తర్వాత జరిగే పరిణామాలకు రాష్ట్ర ప్రభుత్వం బాధ్యత వహించవలసి వస్తుందని హెచ్చరించినారు. టీజీ ఈ జెఎసి ఇచ్చిన పిలుపుమేరకు ఈ నెల 10న హైదరాబాదులోని లాల్ బహదూర్ స్టేడియంలో నిర్వహించనున్న మహా ధర్నా కార్యక్రమానికి ప్రభుత్వానికి కనువిప్పు కలిగించే విధంగా ఉమ్మడి కరీంనగర్ జిల్లాలోని ఉద్యోగ ఉపాధ్యాయ పెన్షనర్లు అధిక సంఖ్యలో హాజరై ఈ మహా ధర్నా కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని విజ్ఞప్తి చేసినారు. ఈ సమావేశంలో టా ప్ర హుజురాబాద్ శాఖ ప్రధాన కార్యదర్శి చీకట్ల సమ్మయ్య, కోశాధికారి మండల వీరస్వామి, టీ కనుకయ్య, బి వెంకటయ్య,డి హరి కిషన్, ఎం మొగిలయ్య, సిహెచ్ మల్లారెడ్డి, జి సాంబయ్య, జి బుచ్చి రాజం, శబ్ద ప్రకాష్, రవీందర్ రెడ్డి,జి గంగయ్య, జి స్వామి రెడ్డి, యు రాజేశం, ఎన్ రాజిరెడ్డి, సిహెచ్ సమ్మిరెడ్డి, సురేష్ బాబు,పి రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## అక్రమ అరెస్టులతో ఉద్యమాలు ఆపలేరు

●ఆశా వర్కర్ల పై పోలీసుల నిర్బంధం వెంటనే ఆపాలి.

●అరెస్టు అయిన ఆశా వర్కర్లలను బేషరతుగా వెంటనే విడుదల చేయాలి.

●ఎన్నికల ముందు ఆశా వర్కర్లకు ప్రభుత్వం ఇచ్చిన హామీలు వెంటనే నెరవేర్చాలి.

●ఆశ్రీవర్కర్ల కు ఫిక్సిడ్ వేతనం 18 వేల రూపాయలు పెంచి వెంటనే ఇవ్వాలి.

●సిఐటియు మండల కన్వీనర్ నిమ్మల మధు డిమాండ్.




భద్రాద్రి కొత్తగూడెం జిల్లా/ ములకలపల్లి/సెప్టెంబర్ 8/అక్షరం న్యూస్–: : ఆశా వర్కర్ల సమస్యలు రాష్ట్ర ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని తెలంగాణ ఆశా వర్కర్స్ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి దుబ్బ ధనలక్ష్మి,సిఐటియు మండల కన్వీనర్ నిమ్మల మధు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆశా వర్కర్ల సమస్యల పై హైద్రాబాద్ లో జరుగుతున్న ధర్నా కు వెళ్ళకుండా ఆశా వర్కర్లలను అర్ధరాత్రి నుంచి పోలీసులు అరెస్టులు చేసిన ఆశా వర్కర్లలను బేషరతుగా విడుదల చేయాలని మంగళ వారం మండల కేంద్రము లోని సిఐటియు ఆధ్వర్యంలో ప్రధాన రహదారిపై రాస్తారోకో నిర్వహించారు. ఈ సందర్భంగా నిమ్మల మధు మాట్లాడుతూ... రాష్ట్ర ప్రభుత్వం ఆశా వర్కర్లలకు ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను వెంటనే నెరవేర్చాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలోని ప్రశ్నించే గొంతుకలను రాష్ట్ర ప్రభుత్వం నొక్కె ప్రయత్నం జరుగుతోందని హిట్లర్ పాలన రాష్ట్రంలో కొనసాగుతోందని ఆరోపించారు. అరెస్టు చేసిన ఆశా వర్కర్లలను బేషరతుగా విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఆశా వర్కర్ల పై పోలీసుల నిర్బంధం అపకపోతే రేవంత్ రెడ్డి సర్కార్ కి గత ప్రభుత్వానికి పట్టిన గతే పడుతుందని హెచ్చరించారు. ఆశా వర్కర్ల కు కనీస వేతనం 26 వేల రూపాయలు ఇవ్వాలని, ప్రభుత్వ ఉద్యోగులు గా గుర్తించాలని, ఇఎస్ఐ పిఎఫ్ సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం ఆశాల సమస్యలు వెంటనే పరిష్కరించకపోతే ప్రభుత్వం పై ఉద్యమాలు ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో కురం నాగలక్ష్మి, రోషమ్మ, కళ్యాణీ, సంధ్యా,శ్యామల,శాంతి,కుమారి, పార్వతీ, జ్యోతి,లవ కుమారి, వెంకట రమణ, పద్మ,యేసు మణి,పావని,మేరీ, మాణిక్యమ్మ, ఈశ్వరి,పద్మ, అన్నపూర్ణ,జయ లక్ష్మి, నాగమణి, సావిత్రి, తదితరులు పాల్గొన్నారు.

# అక్షరాస్యత దినోత్సవం సందర్భంగా వ్యాసరచన పోటీల్లో విజేతలకు బహుమతుల ప్రదానం



కరీంనగర్/హుజురాబాద్/ఇల్లందకుంట/సెప్టెంబర్ 08/అక్షరం న్యూస్: అంతర్జాతీయ అక్షరాస్యత దినం సందర్భంగా హుజురాబాద్ కు చెందిన గంగిశెట్టి మధురమ్మ మెమోరియల్ ట్రస్టు ఆధ్వర్యంలో మంగళవారం రోజున వ్యాసరచన పోటీలు నిర్వహించారు. ఇల్లందకుంట మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ హైస్కూల్లో 8, 9, 10 తరగతులు చదువుతున్న విద్యార్థులకు, హుజురాబాద్ మండల కేంద్రంలోని మహాత్మా జ్యోతిబాపూలే వెనుకబడిన తరగతుల గురుకుల పాఠశాలలో 8, 9, 10 తరగతులు చదువుతున్న విద్యార్థులకు "అక్షరాస్యత - సామాజిక అభివృద్ధి" అనే అంశంపై పోటీలు నిర్వహించారు.ప్రతి పాఠశాల నుంచి మంచి ప్రతిభ కనబరిచిన మొదటి ఆరుగురు విద్యార్థులకు బహుమతులు అందించారు. ట్రస్టు నిర్వాహకులు, సామాజిక కార్యకర్త డాక్టర్ గంగిశెట్టి జగదీశ్వర్ ఆధ్వర్యంలో జిల్లా పరిషత్ హైస్కూల్లో ఇన్చార్జి ప్రధానోపాధ్యాయులు కే. జయప్రకాష్, గురుకుల పాఠశాలలో అసిస్టెంట్ ప్రిన్సిపాల్ దివ్య చేతుల మీదుగా విద్యార్థులకు బహుమతులుగా శంకర్ నారాయణ నిఘంటువులను అందించారు.ఈ సందర్భంగా గురుకుల పాఠశాల అసిస్టెంట్ ప్రిన్సిపాల్ మాట్లాడుతూ అక్షరాస్యత అంటే కేవలం చదవడం, రాయడం, నేర్చుకోవడం మాత్రమే కాదని, తన జీవితాన్ని తానే తీర్చిదిద్దుకొనే శక్తిని పొందడమని అన్నారు. విద్య మనిషిలో జ్ఞానాన్ని, ఆత్మవిశ్వాసాన్ని పెంచుతుందని, మంచి చెడులను ఆలోచించే విచక్షణను ఇస్తుందని తెలిపారు. అక్షర జ్ఞానమే సమాజ వికాసానికి, అభ్యుదయానికి నిజమైన పునాది అని, చదువుకున్న సమాజమే సుభిక్షమైన దేశానికి పునాది అని పేర్కొన్నారు.ఈ సందర్భంగా ట్రస్టు నిర్వాహకులు మాట్లాడుతూ ప్రభుత్వ రంగ పాఠశాలలను బలోపేతం చేయడానికి, ప్రభుత్వ పాఠశాలల్లో, సమాజంలోని పేదలకు అనేక సేవా కార్యక్రమాలను నిరంతరం నిర్వహిస్తున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ హైస్కూల్ నుంచి ప్రతిభ కనబరిచిన ఎం. రచన, బి. రాజేష్, వీ. శరణ్య, పి. అక్షయ, ఎన్. శృతి, పి. సూర్యతేజలను పాఠశాల ఉపాధ్యాయ బృందం, గురుకుల పాఠశాల నుంచి ప్రతిభ కనబరిచిన ఎస్. రాము, కే. విక్రాంత్, కే. వెంకటేష్, ఎన్. ఆదర్శ్, ఏ. చరణ్, ఎన్. హర్షిత్లను ఉపాధ్యాయ అధ్యాపక బృందం అభినందించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## స్పీకర్‌పై అనుచిత వ్యాఖ్యలు ఖండనీయం



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా/ములకలపల్లి/ సెప్టెంబర్ 8 /అక్షరం న్యూస్–;

తెలంగాణ శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్‌పై బీఆర్ఎస్ ఎమ్మెల్సీ తాతా మధు చేసిన అనుచిత వ్యాఖ్యలను భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ములకలపల్లి కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు పాలకుర్తి రవి తీవ్రంగా ఖండించారు.

?స్పీకర్ పదవి ఏ ఒక్క వ్యక్తికో, పార్టీకి సంబంధించినది కాదని, అది రాజ్యాంగబద్ధమైన అత్యున్నత పదవి అని ఆయన పేర్కొన్నారు. ఆ పదవిలో ఉన్న వ్యక్తిని కించపరిచేలా మాట్లాడటం రాజ్యాంగ వ్యవస్థను, శాసనసభ గౌరవాన్ని అవమానించడమేనని ఆవేదన వ్యక్తం చేశారు. రాజకీయ విమర్శలకు హద్దులు ఉండాలని, వ్యక్తిగత దూషణలకు దిగడం ప్రజాస్వామ్య సంస్కృతికి విరుద్ధమని తెలిపారు. ముఖ్యంగా దళిత బిడ్డ శాసనసభ స్పీకర్‌గా ఉన్న సమయంలో ఇటువంటి అవమానకర వ్యాఖ్యలు చేయడం ఏమాత్రం సమర్థనీయం కాదన్నారు.?తాతా మధు తన వ్యాఖ్యలను వెంటనే ఉపసంహరించుకుని స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్‌కు బహిరంగ క్షమాపణ చెప్పాలని, ఆయనపై శాసనమండలి నిబంధనల ప్రకారం కఠిన చర్యలు తీసుకోవాలని పాలకుర్తి రవి డిమాండ్ చేశారు. రాజ్యాంగ పదవుల గౌరవాన్ని కాపాడటం ప్రతి ప్రజాప్రతినిధి బాధ్యత అని, రాజకీయ విభేదాల పేరుతో రాజ్యాంగ వ్యవస్థల ప్రతిష్ఠను దిగజార్చే చర్యలను సహించేది లేదని పేర్కొన్నారు.

## జగన్నాధపురం 6వ వార్డులో పర్యటించిన సర్పంచ్ వినోద్



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా/ ములకలపల్లి/ సెప్టెంబర్ 8 /అక్షరం న్యూస్–:

జగన్నాథపురం గ్రామ పంచాయతీ పరిధిలోని 6వ వార్డులో సోమవారం సర్పంచ్ కుంజా వినోద్ గారు పర్యటించి స్థానిక ప్రజల సమస్యలను ప్రత్యక్షంగా పరిశీలించారు. ఈ సందర్భంగా గ్రామస్తులు తమ వార్డులో సీసీ రోడ్లు నిర్మించాలని కోరగా, త్వరలోనే రోడ్లు మంజూరు అయ్యేలా కృషి చేస్తానని, అప్పటివరకు తాత్కాలిక చర్యగా రోడ్లపై ఉన్న గోతులను గ్రావెల్‌తో పూడ్చి రాకపోకలకు ఇబ్బంది లేకుండా చేస్తామని ఆయన హామీ ఇచ్చారు.?గ్రామంలో తీవ్రరూపం దాల్చిన కోతుల బెడదను నివారించేందుకు త్వరలోనే ప్రత్యేక బోనును వార్డులోకి పంపిస్తామని తెలిపారు. వర్షాకాలం ప్రారంభమైనందున వ్యాధులు ప్రబలకుండా ప్రజలు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని విజ్ఞప్తి చేశారు. వార్డులో ఏ సమస్య ఉన్నా నేరుగా తన దృష్టికి తీసుకురావాలని కోరారు.?ఈ కార్యక్రమంలో 6వ వార్డు సభ్యురాలు కొవ్వాకుల మంగా గిరితో పాటు స్థానిక ప్రముఖులు అయ్యగారు, చేకుర్తి రామాచారి, బొల్లిపల్లి సురేష్, కత్రీ జంపన్న, బొమ్మకంటి రామ్ లక్ష్మణ్, వీరస్వామి, బెజవాడ సావిత్రి, కత్రీ ఏసు తదితరులు పాల్గొన్నారు.

## గణేష్ నిమజ్జనం ఏర్పాట్ల కోసం నాయిని చెరువును పరిశీలించిన ఏసిపి మాధవి, మున్సిపల్ చైర్మన్ మొలుగు ప్రశాంత్ కుమార్ దిలీప్,



కరీంనగర్/జమ్మికుంట/, సెప్టెంబర్ 08/అక్షరం న్యూస్: జమ్మికుంట పట్టణంలో రానున్న శ్రీ గణపతి నవరాత్రి ఉత్సవాల సందర్భంగా గణేష్ విగ్రహాల నిమజ్జనం కోసం నాయిని చెరువు వద్ద చేపట్టాల్సిన ఏర్పాట్లను హుజరాబాద్ ఏసిపి మాధవి మున్సిపల్ చైర్మన్ మొలుగు ప్రశాంత్ కుమార్ దిలీప్, కమిషనర్ గుట్టల మల్లికార్జున స్వామి సంబంధిత శాఖల అధికారులతో కలిసి పరిశీలించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, గత సంవత్సరం మాదిరిగానే ఈ ఏడాది కూడా నాయిని చెరువు వద్ద గణేష్ నిమజ్జనానికి అవసరమైన అన్ని వసతులు, భద్రతా ఏర్పాట్లు, పారిశుద్ధ్య చర్యలు, విద్యుత్ సౌకర్యాలు మరియు ఇతర మౌలిక సదుపాయాలు సమకూర్చనున్నట్లు తెలిపారు.పట్టణ ప్రజలు గణేష్ మండపాలను సురక్షితంగా ఏర్పాటు చేసుకోవాలని, ప్రభుత్వ అధికారులు, పోలీసు శాఖ సూచనలను తప్పనిసరిగా పాటించాలని, భక్తి శ్రద్ధలతో గణనాథుని పూజించి ప్రశాంత వాతావరణంలో నిమజ్జన కార్యక్రమాన్ని నిర్వహించాలని కోరారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ ముంతాజ్ అలీ జావేద్, కౌన్సిలర్లు, , సీఐ రామకృష్ణ గౌడ్, ఎస్సై, తహశీల్దార్ గడ్డం సుధాకర్, మున్సిపల్ ఏఈ వికాస్, శానిటరీ ఇన్స్పెక్టర్ ఇల్లందుల రమేష్, ఆర్ఐ శంకర్, విద్యుత్ శాఖ ఏఈ శంకరయ్య, సీఎల్ఐ మునీష్ మరియు వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## ములకలపల్లిలో వేరుశనగ సాగుపై పొలంబడి అవగాహన సదస్సు



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా /ములకలపల్లి /సెప్టెంబర్ 8/ అక్షరం న్యూస్–:

మండలంలోని ములకలపల్లి గ్రామంలో బింగి చిలకమ్మకు చెందిన వేరుశనగ పంట పొలంలో మంగళవారం పొలంబడి కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా కొత్తగూడెం కృషి విజ్ఞాన కేంద్రం శాస్త్రవేత్త భరత్ మాట్లాడుతూ.. రైతులు నేల తయారీ నుంచి విత్తన ఎంపిక, కలుపు నివారణలో మెలకువలు పాటించాలని సూచించారు. విత్తనాలను రైజోబియంతో శుద్ధి చేసి విత్తుకోవాలని, పంట పూత దశకు చేరుకున్నప్పుడు ఎకరాకు 200 కిలోల జిప్సం అందించాలని తెలిపారు.?వ్యవసాయ సహాయ సంచాలకులు (ఏడీఏ) రవికుమార్ మాట్లాడుతూ.. పొలంబడి కేవలం శిక్షణా శిబిరం మాత్రమే కాదని, రైతులు తమ సాగు సమస్యలపై చర్చించుకుని శాశ్వత పరిష్కారాలు రాబట్టుకునే వేదిక అని పేర్కొన్నారు. స్థానిక రైతులే శిక్షకులుగా మారడం వల్ల వారిలో ఆత్మవిశ్వాసం, నాయకత్వ లక్షణాలు పెంపొందుతాయన్నారు.?ఈ కార్యక్రమంలో స్థానిక రైతులు మాట్లాడుతూ నాణ్యమైన వేరుశనగ విత్తనాలు స్థానికంగానే అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని కోరారు. దీనిపై మండల వ్యవసాయ అధికారి (మ్యావో) అరుణ్ బాబు స్పందిస్తూ ములకలపల్లిలో త్వరలోనే ఐకేపీ ఆధ్వర్యంలో వేరుశనగ నూనె తీసే యూనిట్‌ను ఏర్పాటు చేయనున్నట్లు ప్రకటించారు. సమావేశంలో ఏఈఓలు సూరిబాబు, సుజాతతో పాటు పెద్ద సంఖ్యలో వేరుశనగ రైతులు పాల్గొన్నారు.

## నర్సు ఊకె శిరీష మృతిపై ములకలపల్లిలో మహిళా సమాఖ్య భారీ ర్యాలీ, నిరసన

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా /ములకలపల్లి/ సెప్టెంబర్ 8/ అక్షరం న్యూస్–:

హైదరాబాద్‌లో మృతి చెందిన భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ములకలపల్లి మండలం చౌటిగూడెం గ్రామానికి చెందిన గిరిజన యువతి, నర్సు ఊకె శిరీష మృతికి కారణమైన దోషులను కఠినంగా శిక్షించాలని కోరుతూ మండల మహిళా సమాఖ్య ఆధ్వర్యంలో భారీ నిరసన ప్రదర్శన నిర్వహించారు.?మండల సమాఖ్య కార్యాలయం నుంచి మండల పరిషత్ అభివృద్ధి అధికారి కార్యాలయం ప్రధాన రహదారి వరకు మహిళలు పెద్దఎత్తున తరలివచ్చి ర్యాలీ చేపట్టారు. శిరీష కుటుంబానికి తక్షణమే న్యాయం జరగాలని, ఆమె మృతికి కారకులైన వారిని వెంటనే ఉరితీయాలని డిమాండ్ చేస్తూ నినాదాలు



చేశారు.?ఈ కార్యక్రమంలో అన్ని గ్రామాల సంఘాల అధ్యక్షులు, గ్రామ సంఘాల సహాయకులు, పేదరిక నిర్మూలన సంస్థ సిబ్బంది, మండల ప్రాజెక్ట్ మేనేజర్లు మరియు స్థానిక మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొని శిరీష కుటుంబానికి తమ ప్రగాఢ సానుభూతిని, సంఘీభావాన్ని ప్రకటించారు.

## ప్రజా సమస్యల పరిష్కారానికి మూకమామిడిలో వార్డు సభలు

• సర్పంచ్ కోర్సా ఆదిలక్ష్మి వినూత్న కార్యక్రమానికి శ్రీకారం.



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా/ ములకలపల్లి /సెప్టెంబర్ 8 /అక్షరం న్యూస్–:
గ్రామంలోని ప్రజా సమస్యలను నేరుగా తెలుసుకునేందుకు మూకమామిడి సర్పంచ్ కోర్సా ఆదిలక్ష్మి వినూత్న కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. వికసిత్ గ్రామ పంచాయతీ ప్లాన్ (విజిపిపి) లో భాగంగా గ్రామ పంచాయతీ కార్యాలయంలో గ్రామసభ నిర్వహించడమే కాకుండా.ప్రతి వార్డులోకి వెళ్లి వార్డు సభలు నిర్వహించారు. ప్రతి వార్డులో పనులు గుర్తించి రాబోయే మూడు సంవత్సరాలకు ప్రణాళిక ఏర్పాటు కొరకు మరియు వార్డులలో పర్యటించి అక్కడి ప్రజలతో మమేకమై వారి సమస్యలైన రోడ్లు, డ్రైనేజీ, తాగునీరు, వీధి దీపాలు, పింఛన్లు, ఇళ్ల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. వారి నుండి వినతులను స్వీకరించి రిజిస్టర్లో నమోదు చేయించారు. ఈ సందర్భంగా సర్పంచ్ కోర్సా ఆదిలక్ష్మి మాట్లాడుతూ.గ్రామసభ అంటే ప్రజలు మా దగ్గరకు రావడం.వార్డు సభ అంటే మేము ప్రజల దగ్గరకు వెళ్లడం. ప్రజల సమస్యలు వారి వీధుల్లోనే ఉంటేనే సరిగ్గా అర్థమవుతాయి. అందుకే వార్డుల్లో సభలు పెడుతున్నాము.వచ్చిన ప్రతి సమస్యను రాబోయే మూడేళ్ల (విజిపిపి) ప్రణాళికలో చేర్చి పరిష్కరిస్తాము అని అన్నారు. పంచాయతీ పరిధిలో ప్రతి వార్డులో వార్డు సభలో నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఈ వార్డు సభలలో పంచాయతీ కార్యదర్శి దోమల అరుణ్ కుమార్, టి.ఏ తాటి సత్యం,వార్డు మెంబర్లు కణితి చిన్న వెంకటేశ్వర్లు, కిసారి రాజ్ కుమార్,తనం పావని,కోర్సా శ్రీకృష్ణ,బచ్చల చైతన్య కుమారి మరియు ఉపాధిహామీ సిబ్బంది మెట్లు కీసరి గోపాలరావు, కీసరి రామజోగి, గడ్డం రాజబాబు మరియు గ్రామ పెద్దలు కీసరి గోపయ్య,బాబురావు, గడ్డం బాబు, సవలం సత్యనారాయణ, ఎస్.కె అబ్దుల్లా, పున్నం వెంకన్న గ్రామస్తులు పాల్గొన్నారు.

## సింగరేణి ప్రాంత నివాసులకు జీవో 76 ద్వారా ఇందిరమ్మ ఇళ్లు

•అసెంబ్లీలో మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి హామీ.
•హర్షం వ్యక్తం చేసిన కొత్తగూడెం ఏరియా ఐ ఎన్ టి యూ సి వైస్ ప్రెసిడెంట్ రజాక్.



భద్రాద్రి కొత్తగూడెం / కొత్తగూడెం / సెప్టెంబర్ 8 / అక్షరం న్యూస్–:
సింగరేణి బొగ్గు గనుల ప్రాంతంలో నివసిస్తున్న నిరుపేదలకు జీవో నెంబర్ 76 (జి ఓ. 76) ద్వారా ఇందిరమ్మ ఇళ్లను కేటాయిస్తామని రాష్ట్ర రెవెన్యూ, గృహనిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అసెంబ్లీ సమావేశాల సాక్షిగా హామీ ఇచ్చారు. గతంలో దివంగత నేత, మాజీ ముఖ్యమంత్రి డాక్టర్ వై.ఎస్. రాజశేఖర్ రెడ్డి చొరవతో సింగరేణి ప్రాంత వాసులకు ఈ జీవో ద్వారా ఇళ్లు మంజూరు చేయగా, ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వంలోనూ అదే తరహాలో ఇళ్లను నిర్మించి ఇస్తామని మంత్రి ప్రకటించడం పట్ల సర్వత్రా హర్షం వ్యక్తమవుతోంది సింగరేణి ప్రాంత పేదల గృహ నిర్మాణ అవసరాలను గుర్తించి, వారికి ఇందిరమ్మ ఇళ్లు ఇవ్వాలని నిర్ణయంతీసుకోడం జరిగింది అని అన్నారు.
మంగళవారం జరిగిన శాసనసభ సమావేశాల్లో రెవెన్యూ మినిస్టర్ పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ, సింగరేణి ప్రాంతంలో అర్హులైన ప్రతి ఒక్క కుటుంబానికి జీవో 76 ఆధారంగా ఇందిరమ్మ ఇళ్లు అందిస్తామని స్పష్టమైన భరోసా ఇచ్చారు. ప్రభుత్వం నుండి వచ్చిన ఈ సానుకూల ప్రకటనపై కొత్తగూడెం ఏరియా వైస్ ప్రెసిడెంట్ ఎండి. రజాక్ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. సింగరేణి ప్రాంత పేదల కలలను సాకారం చేసే దిశగా అసెంబ్లీలో హామీ ఇచ్చిన గౌరవ రెవెన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి కి, ఈ సందర్భంగా కొత్తగూడెం ఏరియా ఐ ఎన్ టి యూ సి తరుపున కృతజ్ఞతలు, ధన్యవాదాలు తెలియజేశారు.

## బీఆర్ఎస్ వైపు.. కాంగ్రెస్ కార్యకర్తల చూపు


•బీఆర్ఎస్ లో చేరిన కాంగ్రెస్ కార్యకర్తలు..



జనగామ జిల్లా/రఘునాథపల్లి/( అక్షరం న్యూస్ )సెప్టెంబరు 08: స్టేషన్ ఘనాపూర్ఎమ్మెల్యే కడియం శ్రీహరి అనుసరిస్తున్న వైఖరితో.. విసుగు చెందిన కాంగ్రెస్ కార్యకర్తల చూపు.. బీఆర్ఎస్ వైపు...మరలుతుంది. ఇప్పటి వరకు కాంగ్రెస్ కు కంచుకోటగా నిలుస్తున్న మండలంలోని అతి పెద్ద గ్రామ పంచాయతీ అయిన కంచనపల్లి గ్రామానికి చెందిన సుమారు 50 మంది కాంగ్రెస్ కార్యకర్తలు బీఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యే తాటికొండ రాజయ్య సమక్షంలో మంగళవారం బీఆర్ఎస్ లో చేరగా, వారికి రాజయ్య బీఆర్ఎస్ కం డువా కప్పి సాదరంగా పార్టీలోకి అహ్వానించారు. కార్యక్రమంలో స్టేషన్ ఘనాపూర్ నియోజకవర్గ బీఆర్ఎస్ ఇంచార్జి వై.కుమార్ గౌడ్, నాయకులు ముసిపట్ల విజయ్, గూడ కిరణ్ కుమార్, గవ్వాని నాగేశ్వర రావు, గుండె జోసఫ్. దైద ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

# కౌశిక్ రెడ్డి రాజీనామాకు సిద్ధమా?...వొడితల ప్రణవ్..

• హుజురాబాద్ నియోజకవర్గంలో కౌశిక్ రెడ్డి రాజకీయ జీవితానికి పాడే కట్టే రోజు ముందుంది..
• స్పీకర్ పై వ్యాఖ్యలు చేయడం సిగ్గుచేటు.
• మహిళలంటే గౌరవమున్న ఏకైక పార్టీ కాంగ్రెస్ పార్టీ..
• దళితులంటే బీఆర్ఎస్,కౌశిక్ రెడ్డి కి చిన్న చూపు..
• కొండంగల్ లో కాదు హుజురాబాద్ లో రాజీనామా చేసి..దమ్ముంటే గెలువు.
• 50 కోట్లు కాదు ఒక్కరూపాయి కూడా దళిత బంధు అకౌంట్ లో కెళ్ళి నిధులు వెనక్కి పోలేదు..
• కౌశిక్ రెడ్డికి సవాల్ విసిరిన ప్రణవ్.స్వీకరణకు సిద్ధమా?
• అసెంబ్లీలో స్పీకర్ కన్నీరు పెట్టడం బాధ కలిగించింది.




కరీంనగర్/ హుజురాబాద్/ సెప్టెంబర్ 08/ అక్షరం న్యూస్:
అసెంబ్లీ అంటే దేవాలయమని అలాంటి దేవాలయం ముందు బిఆర్ఎస్ నాయకులు చేసిన ప్రవర్తన సిగ్గుచేటని,దళితులంటే బీఆర్ఎస్ పార్టీకి,కౌశిక్ రెడ్డికి ప్రేమ లేదని,ఎన్నికల ముందు వారి ఓట్ల కోసం కపటప్రేమ చూపెడుతూ వారి సంక్షేమాన్ని అడ్డుకున్న వ్యక్తి కౌశిక్ రెడ్డి అని తీవ్ర స్థాయిలో మండిపడ్డారు హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి వొడితల ప్రణవ్.మంగళవారం రోజున హుజురాబాద్ పట్టణంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మీడియా సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ప్రణవ్ మాట్లాడుతూ దళిత స్పీకర్ పై బిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్సీ తాతా మధు చేసిన వ్యాఖ్యలను తీవ్రంగా ఖండించారు.భేషరతుగా క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు.అనంతరం అంబేద్కర్ చౌరస్తాలో తాతా మధు వ్యాఖ్యలకు నిరసన వ్యక్తం చేసి,ఆయన దిష్టి బొమ్మ దగ్ధంచేశారు..స్పీకర్ పై చేసిన వ్యాఖ్యల్లో బిఆర్ఎస్ నాయకులు సీనియర్లు అని చెప్పుకునే నాయకులు,మంత్రులుగా చేసిన వారు ఈ చర్యను ఏ విధంగా సమర్థించుకుంటారో వారి విజ్ఞతకు వదిలేస్తున్నామని అన్నారు.మహిళల పట్ల గౌరవం కలిగిన పార్టీ కాంగ్రెస్ పార్టీ అని అన్నారు.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో పోల్చుకునే స్థాయి కౌశిక్ రెడ్డిది కాదని,ఇప్పటికే ఆయన ప్రవర్తన చూసి హుజురాబాద్ ప్రజలు అసహ్యించుకుంటున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు.

### దళిత బంధు ఆపి, వారి కళ్ళల్లో కన్నీళ్ళు నింపిన వ్యక్తి కౌశిక్ రెడ్డి..

దళిత బంధు పథకం లబ్ధిదారులకు అందకుండా అడ్డుకున్న వ్యక్తి కౌశిక్ రెడ్డి అని,రెండేళ్లు ఎమ్మెల్సీగా ఉండి,వారికి నిధులు ఇవ్వకుండా ఎన్నికల్లో తమకు ఓటు వేస్తేనే పథకం అందుతుందని ఓట్ల కోసం వారిని వాడుకున్నారని,దళిత బంధు పథకం ఆపి దళితుల కళ్ళల్లో కన్నీళ్ళు నింపిన వ్యక్తి కౌశిక్ రెడ్డి అని మండిపడ్డారు.కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత వారికి నిధులు ఇవ్వాలని రాష్ట్ర ముఖ్యమంత్రి,ఉప ముఖ్యమంత్రి,జిల్లా ఇంచార్జి మంత్రులను కోరితే మా కోరిక మేరకు నిధుల విడుదలకు ఫ్రీజింగ్ ఎత్తి వేశామని మిగతావి కూడా పూర్తి స్థాయిలో నిధులు మంజూరు చేస్తామని దళితులకు భరోసా కల్పించారు.సోషల్ మీడియాలో రీల్స్ కోసం మాత్రమే చూస్తాడు తప్ప నిజంగా ప్రజల బాగోగుల మీద చిత్త శుద్ధి లేదని అన్నారు.లబ్ధిదారులు ఎవరు ఆందోళన చెందవద్దని దళిత బంధు నిధులు వారి అకౌంట్ లేనే ఉన్నాయని,కౌశిక్ రెడ్డి చేసిన ఆరోపణల్లో నిజం లేదని అన్నారు.

### మహిళలంటే గౌరవమున్న ఏకైక పార్టీ కాంగ్రెస్ పార్టీ..

కాంగ్రెస్ ప్రభుత్వంలో మహిళలకు సముచిత స్థానాన్ని కల్పించామని,ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత మహిళ చుట్టే తమ సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టామని స్పీకర్ ను తిట్టినా వెంటనే ఘటనకు సంబంధించి విచారణకు ఆదేశించారని,దళిత స్పీకర్ పై వ్యక్తిగత దూషణకు సంబంధించి బిఆర్ఎస్ ఎలాంటి చర్యలు లేవని ఇదేనా బిఆర్ఎస్ సంస్కారం అని ప్రశ్నించారు.మంత్రి వర్గంలో మంత్రి పదవులు ఇవ్వకుండా వారు ఉంటే ప్రభుత్వం ఏర్పడగానే వారికి మంత్రి పదవులు ఇచ్చి గౌరవించామని అన్నారు.

### 1000 రోజుల్లో ప్రతి గడపకు సంక్షేమాన్ని అందజేశాం..

గడిచిన 1000 రోజుల్లో హుజురాబాద్ నియోజకవర్గంలోని ప్రతి ఇంటికి గడపకు సంక్షేమాన్ని అందజేశామని,ప్రభుత్వం ఏర్పడిన 48 గంటల్లోనే ఉచిత బస్ అందజేశమనీ,సన్నబియ్యం,నియోజవర్గంలో 18 వేల నూతన రేషన్ కార్డులు,23 వేల నెంబర్ ఆడిషన్స్ రేషన్ కార్డులు అందజేశామని,ఇందిరమ్మ ఇళ్లతో నియోజకవర్గంలో 3500 ఇళ్లు ఇచ్చామని,31,158 వేల రైతులకు 243 కోట్లతో 2 లక్షల లోపు రుణమాఫీ చేశామని అన్నారు.రైతు భరోసా ద్వారా 73 వేల రైతులకు 71 కోట్ల నిధులు హుజురాబాద్,రాష్ట్ర వ్యాప్తంగా 9 రోజుల్లో 9 వేల కోట్లు అందజేశామని అన్నారు.అనేక సంక్షేమ పథాలకు ప్రజలు చెరవేషామని అన్నారు. ఈ కార్యక్రమంలో హుజురాబాద్ నియోజవర్గ కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

# క్రీడలతోనే క్రీడాకారుల్లో ఆత్మవిశ్వాసం





•విజేతలకు పతకాలు, జ్ఞాపికల ప్రదానం

జ్యోతినగర్, ఎన్టీపీసీ సెప్టెంబర్ 8 పెద్దపల్లి జిల్లా అక్షర న్యూస్: క్రీడలు విద్యార్థుల్లో శారీరక దృఢత్వంతో పాటు మానసిక ఉల్లాసాన్ని, ఆత్మవిశ్వాసాన్ని పెంపొందిస్తాయని లయన్స్ క్లబ్ ఆఫ్ గోదావరిఖని శతాబ్ది అధ్యక్షుడు మాచిడి మహేందర్ గౌడ్ అన్నారు. ఎన్టీపీసీ జిల్లా పరిషత్ హై స్కూల్ ఆవరణలో మంగళవారం జరిగిన రామగుండం వెస్ట్ మండల స్థాయి ఎస్‌జీఎఫ్ఐ క్రీడా పోటీల ముగింపు, బహుమతి ప్రదానోత్సవానికి
ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా మహేందర్ గౌడ్ మాట్లాడుతూ క్రీడలు గెలుపోటములను సమానంగా స్వీకరించే మనస్తత్వాన్ని అలవర్చడంతో పాటు క్రమశిక్షణ, పట్టుదల, స్నేహభావం, సమష్టి కృషి, ఆత్మవిశ్వాసాన్ని పెంపొందిస్తాయని అన్నారు. మైదానంలో చూపించే ప్రతిభ విద్యార్థుల భవిష్యత్ జీవితానికి ఎంతో దోహదపడుతుందని పేర్కొన్నారు. ఖోఖో, కబడ్డీ, వాలీబాల్, అథ్లెటిక్స్ విభాగాల్లో ప్రతిభ కనబరిచిన క్రీడాకారులను అభినందించారు.పోటీల్లో ప్రతిభ కనబరిచి విజయం సాధించిన క్రీడాకారులకు జ్ఞాపికలు, పతకాలను అందజేసి అభినందించారు. ఓటమిని నిరుత్సాహంగా భావించకుండా, గెలుపునకు తొలి మెట్టుగా తీసుకుని మరింత కృషి చేయాలని క్రీడాకారులకు సూచించారు.కార్యక్రమానికి జడ్పీహెచ్ఎస్ ప్రధానోపాధ్యాయుడు జయరాజు అధ్యక్షత వహించారు. శారీరక విద్యా ఉపాధ్యాయులు జావిద్, విజయ్‌కుమార్, విద్యార్థులు, కోచ్‌లు, క్రీడాకారులు పాల్గొన్నారు.

# జేఏసీ రాష్ట్ర దళిత మహిళా అధ్యక్షురాలిగా దెబ్బేట చంద్రకళ



పెద్దపల్లి జిల్లా / పెద్దపల్లి టౌన్ / సెప్టెంబర్ 09 / అక్షరం న్యూస్–:
తెలంగాణ మలిదశ ఉద్యమంలోనూ, పేద, బడుగు, బలహీన వర్గాల హక్కుల సాధనలోనూ నిరంతరం ముందుండి పోరాడిన ప్రముఖ ఉద్యమ కళాకారిణి, దళిత రత్న.అవార్డు గ్రహీత పెద్దపల్లి మండలం బొంపల్లి గ్రామానికి చెందిన దెబ్బేట చంద్రకళ ను దళిత సంఘాల జేఏసీ రాష్ట్ర దళిత మహిళా అధ్యక్షురాలిగా నియమిస్తూ జేఏసీ రాష్ట్ర అధ్యక్షుడు బత్తుల చంద్రమౌళి మంగళవారం అధికారిక ఉత్తర్వులు జారీ చేశారు.ఈ సందర్భంగా బత్తుల చంద్రమౌళి మాట్లాడుతూ సామాజిక సమానత్వం కోసం, దళిత, బడుగు, బలహీన వర్గాల సంక్షేమం కోసం చంద్రకళ సుదీర్ఘకాలంగా సేవలందిస్తున్నారని కొనియాడారు.డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్,బాబు జగ్జీవన్ రామ్, జాంబవ, అరుంధతి వంటి మహానీయుల ఆలోచనా విధానాన్ని,ఆశయాలను ముందుకు తీసుకెళ్తూ, క్షేత్రస్థాయిలో దళిత మహిళల హక్కుల పరిరక్షణకు,వారి సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని సూచించారు.తనపై నమ్మకంతో ఈ బాధ్యతను అప్పగించిన జేఏసీ రాష్ట్ర నాయకత్వానికి, నిరంతరం తనకు సహకరిస్తున్న సహచరులకు, మద్దతుదారులకు చంద్రకళ ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. బడుగు, బలహీన వర్గాల హక్కుల సాధన కోసం, మహిళల సమస్యల పరిష్కారం కోసం తన చివరి శ్వాస వరకు పోరాడుతానని ఈ సందర్భంగా ఆమె స్పష్టం చేశారు.దెబ్బేట చంద్రకళ నియామకం పట్ల పలువురు దళిత,బహుజన సంఘాల నాయకులు, ఉద్యమకారులు హర్షం వ్యక్తం చేస్తూ చంద్రకళ కు ప్రత్యేక అభినందనలు తెలిపారు.

## గణేష్ మండపాల వివరాలు ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలి

- ముల్కనూర్ ఎస్సై రాజు..



హన్మకొండ జిల్లా/భీమదేవరపల్లి/ సెప్టెంబర్ 08/అక్షరం న్యూస్:-

గణేష్ నవరాత్రి ఉత్సవాలను ప్రశాంత వాతావరణంలో పోలీస్ శాఖ నిబంధనలకు అనుగుణంగా నిర్వహించాలని ముల్కనూర్ ఎస్సై రాజు సూచించారు. భీమదేవరపల్లి మండలంలోని గణేష్ మండపాల నిర్వాహకులు తప్పనిసరిగా ముల్కనూర్ పోలీస్ స్టేషన్‌కు ఇంటిమేషన్ ఇవ్వాలని తెలిపారు. గణేష్ మండపాల ఏర్పాటుకు సంబంధించిన దరఖాస్తు ప్రక్రియను ఈ ఏడాది తెలంగాణ పోలీస్ శాఖ ఆధ్వర్యంలో ఆన్‌లైన్‌లో పూర్తి చేయాలని సూచించారు. గతేడాది ఆన్‌లైన్‌లో నమోదు చేసుకున్న నిర్వాహకులు తమ ఫోన్ నంబర్ ఈ-మెయిల్ ఐడీ లేదా రిఫరెన్స్ ఐడీ ద్వారా వివరాలను సెర్చ్ చేస్తే. గతంలో నమోదు చేసిన సమాచారం అప్లికేషన్‌లో ఆటోమేటిక్‌గా వస్తుందని చెప్పారు. అనంతరం విగ్రహం ఎత్తు, నిమజ్జనం తేదీ, సమయం వినియోగించే వాహనం తదితర వివరాలను నమోదు చేయాలని సూచించారు. విద్యుత్ శాఖ అధికారుల సూచనలు, భద్రతా నిబంధనలు తప్పనిసరిగా పాటించాలని ప్రతి గణేష్ మండపం వద్ద భద్రతా చర్యల్లో భాగంగా సీసీ కెమెరా ఏర్పాటు చేసుకోవాలని కోరారు. ఉత్సవాలను మద్యపాన రహితంగా పర్యావరణానికి ఎలాంటి ఇబ్బంది కలగకుండా నిర్వహించాలని సూచించారు. డీజేలు వినియోగించకుండా భక్తిశ్రద్ధలతో ప్రశాంత వాతావరణంలో వేడుకలు నిర్వహించాలని విజ్ఞప్తి చేశారు. పోలీస్ శాఖ సూచనలు, నిబంధనలకు ప్రతి ఒక్కరూ సహకరించి గణేష్ ఉత్సవాలను విజయవంతంగా నిర్వహించాలని ఎస్సై రాజు కోరారు.

## ప్రధాన మంత్రి విశ్వకర్మ యోజనలో వాషింగ్ మిషన్లు అందజేత



మద్నూర్ / సెప్టెంబర్ 08 ( అక్షరం న్యూస్ - కామారెడ్డి )

మద్నూర్ పోస్టు కార్యాలయంలో ప్రధాన మంత్రి విశ్వకర్మ యోజన పథకం ద్వారా 40 మంది అర్హులైన వారికి వాషింగ్ మెషింగ్ పంపిణి చేయడం జరిగిందని పార్టీ మండల అధ్యక్షుడు తెప్ప వార్ తుకారం, బీజేపీ పార్టీ యువ నాయకుడు అజయ్ తమ్మేవార్ తెలిపారు. విశ్వకర్మ యోజన భాగంలో మద్నూర్ పోస్ట్ ఆఫీస్ కు 40 వాషింగ్ మిషన్లు రావడం జరిగింది. లబ్దిదారులకు మిషన్లు అందజేసి వారి జీవన ఉపాధికి ఈ మిషన్లు ఎంతగానో ఉపయోగంలోకీ రావడం జరుగుతుందని తెలిపారు. లబ్ధిదారులు మిషన్లు అందుకున్న వారు హర్షం వ్యక్తం చేసి కేంద్ర ప్రభుత్వ పథకం పై ప్రత్యక ధన్యవాదములు తెలిపారు. ఈ కార్యక్రమంలో సబ్ పోస్ట్ మాస్టర్ మరియు గ్రామీణ డాక్ సేవకులు (జి. డి. యస్ ), మండల అధ్యక్షులు తుకారాం సర్పంచ్ మాధవ్ , అజయ్, శివ, శివన్న, యోగేష్,, నరేష్ కార్యకర్తలు పాల్గొనడం జరిగింది.

## మండల స్థాయి క్రీడా పోటీలను ప్రారంభించిన సర్పంచ్ ఉషారాణి



మద్నూర్ / సెప్టెంబర్ 08 ( అక్షరం న్యూస్ - కామారెడ్డి )

మద్నూర్ ఉన్నత పాఠశాలలో మండల స్థాయి క్రీడా పోటీలు ప్రారంభం కావడం జరిగిందని హెడ్ మాస్టర్ రాజేందర్ తెలిపారు. క్రీడా పోటీలు ప్రారంభోత్సవానికి స్థానిక సర్పంచ్ ఉషారాణి సంతోష్ ( మేస్త్రి ), మండల విద్య అధికారి రాములు నాయక్ పాల్గొన్నారు. క్రీడా పోటీలను సర్పంచ్ ఉషారాణి ప్రారంభించడం జరిగింది. సర్పంచ్ ఉషారాణి మాట్లాడుతూ విద్యార్థులకు చదువు తో పాటు క్రీడలు కూడా ముఖ్యమని తెలిపారు. క్రీడా పోటీలు అడటం వలన మానసిక స్థితి మంచిగా ఉంటదాని తెలిపారు. క్రీడా నైపుణ్యం తో రాష్ట్ర స్థాయి, దేశ స్థాయిలో ఉద్యోగాలు కూడా సాధించడం జరుగుతుందని తెలిపారు. విద్యార్థులు తమ అభిరుచి కల్గిన క్రీడాలను ఎన్నుకొని క్రీడా కారులు కావాలని కోరారు. ఇందులో భాగంగా మంగళవారం, బుధవారం రెండు రోజులలో ఈ పోటీలు కబడ్డీ, ఖో ఖో, వాలీబాల్, అథ్లెటిక్స్ పోటీలు నిర్వహించనున్నట్లు తెలిపారు.

# జర్నలిజం బ్లాక్‌మెయిల్‌కు వ్యాపారం కాదు ప్రజల కోసం నిజం చెప్పే బాధ్యత..

కామారెడ్డి జిల్లా/ఎల్లారెడ్డి/సెప్టెంబర్ 8/అక్షరంన్యూస్ :

**రచన: కె. ఎం. ఇఫ్తెఖార్ ఉద్దీన్**

ఇన్వెస్టిగేటివ్ జర్నలిస్ట్ ơ రచయిత । ఐ ఫ్యాక్ట్ న్యూస్

జర్నలిజం అంటే కేవలం సోషల్ మీడియాలో కనిపించిన సమాచారాన్ని కాపీ చేసి ప్రచురించడం కాదు. ఒక కెమెరా,మైక్రోఫోన్ లేదా సోషల్ మీడియాపేజీ కలిగి ఉండటం మాత్రమే ఎవ్వరినీ జర్నలిస్టుగా మార్చదు.నిజమైన జర్నలిజం అంటే వాస్తవాలను పరిశీలించి, నిజాన్ని ప్రజల ముందుకు తీసుకురావడం, ప్రజల్లో సామాజిక, ఆర్థిక, ప్రజాస్వామ్య అవగాహన కల్పించడం మరియు ప్రజా ప్రయోజనాల కోసం అధికారులను ప్రశ్నించడం.జర్నలిజం ఎలాంటి పక్షపాతం, వ్యక్తిగత ప్రయోజనం లేదా స్వార్థం లేకుండా వాస్తవాల ఆధారంగా పనిచేయాలి.

వ్యక్తిగత జీవితం జర్నలిజం కాదు:



**ప్రతి వ్యక్తి వ్యక్తిగత జీవితం ప్రజలకు వార్త కాదు.**

ఒక వ్యక్తి వ్యక్తిగత విషయాన్ని కేవలం సంచలనం కోసం, వ్యూస్ కోసం లేదాసోషల్ మీడియాలో ఫాలోవర్లను పెంచుకోవడం కోసంప్రజలముందుకు తీసుకురావడంబాధ్య తాయుతమైన జర్నలిజం కాదు.ఒకరి వ్యక్తిగత బలహీనతలను ఉపయోగించుకోవడం,వారిసమస్యలనుఅడ్డు పెట్టుకుని బెదిరించడం లేదా మౌనం కోసం ప్రయోజనా లు కోరడం జర్నలిజం కాదు.

**అది జర్నలిజం పేరును దుర్వినియోగం చేయడం:**

సోషల్ మీడియా జర్నలిజాన్ని మార్చింది --- కానీ జర్న లిజం విలువలను కాదు.

సోషల్ మీడియా సాధారణ ప్రజలకు తమ గొంతును వినిపించే గొప్ప వేదికగా మారింది. అదే సమయంలో నిజమైన జర్నలిస్టులు,స్వతంత్ర మీడియాసంస్థలు ప్రజలకు మరింత వేగంగాసమాచారాన్ని చేరవేయడానికి ఇదిఉపయోగపడుతోంది.అయితే, కాపీ-పేస్ట్ కంటెంట్, ధృవీకరిం చని ఆరోపణలు, సంచలనాత్మక శీర్షికలు, వాయిస్ ఓవ ర్ వీడియోలతో సోషల్ మీడియా పేజీలునిర్వహిస్తూ త మను తాము జర్నలిస్టులుగా పరిచయం చేసుకునే ధోర ణి కూడా పెరుగుతోంది.

**సోషల్ మీడియా పేజీ ఉండటం జర్నలిజం కాదు:**

జర్నలిజానికి పరిశీలన, వాస్తవ నిర్ధారణ, బాధ్యత, నైతికత మరియు ప్రజా ప్రయోజనంపై నిబద్ధత అవసరం.

ప్రజా ప్రయోజనం జర్నలిజం యొక్క కేంద్రబిందువు:

ప్రభుత్వం అమలుచేస్తున్న సంక్షేమపథకాలు, ప్రజాకార్యక్రమాలు, విధానాలు ప్రజలకు అర్థమయ్యేలా వివరించడం జర్నలిజం బాధ్యత.ప్రజలకు అందాల్సిన హక్కులు, అవకాశాలు మరియు సేవల గురించి అవగాహన కల్పించాలి.అన్యాయం జరిగితే ఆధారాలతో ప్రశ్నించాలి. ప్రజల స మస్యలకు గొంతుకగా నిలవాలి:

ఆ ప్రశ్నలుఒక సాధారణ ప్రజాప్రతినిధికి అయినా, కార్పొ రేటర్‌కు అయినా,ఎమ్మెల్యేకు అయినా,ఎంపీకి అయినా, మంత్రికి అయినా --- అవసరమైతే అడగాలి.

జర్నలిజం అంటే పొగడటం కాదు. ద్వేషించడం కూడా కాదు. జర్నలిజం అంటే జవాబుదారీతనం.

**నాలుగో స్థంభం స్వతంత్రంగా ఉండాలి:**

ప్రజాస్వామ్యంలో ప్రజలకు సరైన సమాచారం అందించడం అత్యంత కీలకం. మీడియా సంస్థలు, జర్నలిస్టు లు ప్రజల తరఫున ప్రశ్నలు అడగగలిగినప్పుడే ప్రజా స్వామ్య వ్యవస్థ మరింత బలపడుతుంది.అందుకే జర్న లిజం వ్యక్తిగత కక్షలు, రాజకీయ అనుకూలతలు, ఆర్థిక ప్రయోజనాలు లేదా వ్యక్తిగత వ్యాపార ప్రయోజనాలకు సాధనంగా మారకూడదు.ఒకరి బలహీనతను ఉపయోగించుకుని బెదిరించడం, ప్రయోజనాలు పొందడం లేదా డబ్బు కోసం వార్తను ఉపయోగించడం మొత్తం జర్నలిజం వృత్తిపై ప్రజల నమ్మకాన్ని దెబ్బతీస్తుంది.

మైక్రోఫోన్ బెదిరించే ఆయుధం కాదు:

మైక్రోఫోన్ ఎవ్వరినీ బెదిరించడానికి లైసెన్స్ కాదు. కెమె రా ఎవరి వ్యక్తిగత జీవితంలోకి అనవసరంగా చొరబడే హక్కు కాదు.సోషల్ మీడియా ఫాలోవర్లు ధృవీకరించని ఆరోపణలుచేయడానికిఅనుమతి కాదు.”జర్నలిస్ట్” అనే పదం బాధ్యత నుంచి తప్పించుకునే కవచం కాదు.ప్రతి వార్త వెనుక వాస్తవ నిర్ధారణ ఉండాలి. ప్రతి ఆరోపణకు ఆధారాలు ఉండాలి. సంబంధిత వ్యక్తికి తన వాదనను చెప్పే అవకాశం ఇవ్వాలి.

**జర్నలిజాన్ని జర్నలిజంగానే ఉపయోగిద్దాం:**

సంచలనాలకంటే నిజం.పుకార్ల కంటే వాస్తవాలు.వ్యక్తిగత ప్రయోజనాల కంటే ప్రజా ప్రయోజనం,పొగడ్తల కంటే జవాబుదారీతనం,ఆరోపణల కంటే ఆధారాలు,భయపెట్టడం కంటే అవగాహన,స్వార్థం కంటే సమాజం.జర్నలిజం ప్రజల కోసం ఉండాలి. అధికారంలో ఉన్నవారిని అవసరమైనప్పుడు ప్రశ్నించాలి. ప్రజా సమస్యలను వెలుగులోకి తీసుకురావాలి. నిజమైన సమాచారాన్ని ప్రజలకు చేరవేయాలి.జర్నలిజం ఒకరి బలహీనతను ఉపయోగించుకుని లాభం పొందే వ్యాపారం కాదు.అది సమాజం, ప్రజాస్వామ్యం మరియు ప్రజల గొంతును బలోపేతం చేసే బాధ్యత.

చివరగా ఒక ప్రశ్న......?

ఈ వార్తతో నేను ఏమి పొందగలను?” అని కాదు ---“ఈ విషయం గురించి ప్రజలకు తెలుసుకునే హక్కుందా?” అని జర్నలిస్ట్ ఆలోచించాలి.

--- కె ఎం. ఇఫ్తెఖారుద్దీన్.

**ఇన్వెస్టిగేటివ్ జర్నలిస్ట్ ơ ఐ ఫ్యాక్ట్ న్యూస్.**

## అంబెడ్కర్ విగ్రహానికి వినతి పత్రం అందించిన బి ఆర్ యస్ నాయకులు



మద్నూర్ / సెప్టెంబర్ 08 ( అక్షరం న్యూస్ - కామారెడ్డి )

మద్నూర్ మండలం మెనూర్ గ్రామంలోని అంబెడ్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఉమ్మడి మండలాల బి ఆర్ యస్ పార్టీ నాయకులు వినతి పత్రం అందించడం జరిగిందని మండల పార్టీ ప్రధాన కార్యదర్శి గోవింద్ తెలిపారు.కాంగ్రెస్ ప్రభుత్వం అసెంబ్లీని సజావుగా నడపకుండా బి ఆర్ ఎస్ ఎమ్మెల్యే లు నిలదీస్తారని వారిని ముందుగానే దౌర్జన్యం తో పోలీస్ సిబ్బంది సహకారం తో అసెంబ్లీ లో రానీయకుండా అడ్డుకోవడం కాంగ్రెస్ ప్రభుత్వం నీచమైన పాలనకు నిదర్శనం అని తెలిపారు. వినతి పత్రం లో కాంగ్రెస్ పార్టీ 1000 రోజుల పాలనలో రాష్ట్ర ప్రజలకు మోసం చేయడం తప్ప వారికి లబ్ది చేకూర్చిన దాఖలాలు లేవని తెలిపారు. తప్పుడు మోసపూరిత హామీలతో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రావడం జరిగిందని తెలిపారు. ప్రజలకు ఇచ్చిన హామీలు అమలు చేయక కాలయాపన చేయడం రాష్ట్ర ప్రజలకు మోసం చేసిన విధానాన్ని తెలిపారు. మహిళలకు రక్షనతో పాటు జీవన బృత్తి, వ్యవసాయ రైతులకు రైతు భీమా, కౌలు రౌతు దారులకు 12,000 రూపాయలు, నిరోద్యోగ ఉద్యోగస్థులకు నిరోధ్య భృతి, అర్హులైన వారికి ఇంటి స్థలలతో పాటు ఇందిరమ్మ ఇండ్లు తక్షణమే అమలు చేయాలని, ఆటో యజమానులకు నెలకు 12,000 వేల రూపాయలు, విద్యార్థుల యొక్క బకాయిలు, బీసీ, ఎస్సి, ఎస్టీ, మైనాటి వర్గాలకు ఎన్నికల్లో ఇచ్చిన డిక్లరేషన్ అమలు చేయాలని కోరారు. కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తి స్థాయిగా విఫలం అయిందని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల్లో ఇచ్చిన హామీలను తక్షణమే అమలు చేయాలని, లేని యెడల బి ఆర్ యస్ పార్టీ నాయకులు ప్రజల సహాకారం తో కాంగ్రెస్ పార్టీని అడుగు అడుగున నిలదీయడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమం లో పార్టీ మండల అధ్యక్షుడు బన్సీ పటేల్, పార్టీ మండల ప్రధాన కార్యదర్శి గోవింద్, మాజీ కోప్షన్ మెంబర్ నిజమోద్దీన్, శ్రావన్ మేస్త్రి, కిషన్, గౌతమ్, సంజు, ఆకాష్ కాట్ మోడే, రాజు పటేల్ ( డోంగ్లీ మండల బి ఆర్ ఎస్ ) పార్టీ అధ్యక్షుడు, మొహమ్మద్, గంగన్నా తదితరులు పాల్గొన్నారు.

## ఖాబర్దార్ తాత మధు బుద్ది మార్చకుంటే టాటా తీస్తాము : విలాస్ గైక్వాడ్



మద్నూర్ / సెప్టెంబర్ 08 ( అక్షరం న్యూస్ - కామారెడ్డి )

జుక్కల్ నియోజక వర్గంలోని పిట్లం కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు అనుచిత వాక్యాలు చేసిన ఎమ్మెల్సీ తాత మధు పై తక్షణమే చర్యలు తీసుకోవాలని కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి విలాస్ గైక్వాడ్ తెలిపారు. మంగళవారం రోజున పిట్లం కేంద్రంలోని అంబెడ్కర్ విగ్రహనికి పూల మాలలు వేసి నిరసన కార్యక్రమం చేపట్టడం జరిగిందని తెలిపారు.విలాస్ గైక్వాడ్ మాట్లాడుతూ శాసన సభ స్పీకర్ దళిత వ్యక్తి ఎదుగుదల చూడక ఎమ్మెల్సి మధు స్పీకర్ గడ్డం ప్రసాద్ పై అనుచిత వాక్యాలు చేయడం రాష్ట్ర దళిత జాతికి అవమానం చేసినట్టుగా ఉన్నదని తెలిపారు. తక్షణమే ఎమ్మెల్సి పదవి కి రాజీనామా చేసి స్పీకర్ ను క్షమాపణ కోరాలని తెలిపారు. లేదు యెడల దళిత జాతి బి. ఆర్. ఎస్. నాయకులను తీర్గానివ్వమని తెలిపారు. అంబెడ్కర్ విగ్రహం వద్దా ఎమ్మెల్సీ తాత మధు యొక్క దృష్టి బొమ్మను కాళ్లతో తన్నుకుంటూ దృష్టి బొమ్మ కాల్చి నిరసన తెలిపారు. బి. ఆర్.ఎస్. ప్రభుత్వం దళిత జాతికి చిన్న చూపు చేసిన విషయాన్ని తెలిపారు. అప్పుడు ఎన్నికల్లో దళితులకు ముఖ్యమంత్రి పదవి ఇస్తానని కెసిఆర్ దళితులకు మోసం చేసి తనే ముఖ్యమంత్రి పదవి చేపట్టిన విషయాన్ని తెలియ పర్చారు. ఉన్నటువంటి అప్పుడు దళిత ఉప ముఖ్యమంత్రి రాజయ్యను ముప్పైతెప్పలు చేసి అయన పదవికి ఎసరు పెట్టిన విషయాన్ని తెలియ జెశారు. బి ఆర్ ఎస్ హయాం నుండి దళితులకు అవమానాలు, అంటరాని తానం లాగా చుసిన విషయాన్ని తెలియ జెశారు. మాజీ ముఖ్యమంత్రి కెసిఆర్ తక్షణమే స్పందించి ఎమ్మెల్సీ తాత మధు యొక్క పదవిని భర్తరఫ్ చేయాలని కోరారు. లేని యెడల దళితులు సంగిటుతులై ఉద్యమాలు చేపట్టడం జరుగుతుందని తెలిపారు. పిట్లంలో నిర్వహించిన నిరసన కార్యక్రమం లో డోంగ్లీ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గజానాన్ దేశాయి, మండల సర్పంచ్ ఫోరం అధ్యక్షుడు బాచ వార్ లక్ష్మణ్ పటేల్, డిసీసీ జిల్లా వైస్ ప్రెసిడెంట్ యునుస్ పటేల్, మద్నూర్ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ పరమేష్ పటేల్, మాజీ ఎంపీటీసీ దిన్ దయాల్ , కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి విలాస్ గైక్వాడ్, తుకారం ( షేకపూర్ సర్పంచ్ ), నక్కే వార్ దత్తు ( చిన్న టాక్లి సర్పంచ్ ), సంగ్రామ్ పటేల్ ( దోతి సర్పంచ్ ) బస్వంత్ పటేల్ ( మొఘ సర్పంచ్ ),శ్రీధర్ ( మారేపల్లి సర్పంచ్ ), ఈరన్న ( పెద్ద తడుగురు - సర్పంచ్ ), సూర్యవంశీ హన్మంత్ ( చిన్న తడుగుర్ సర్పంచ్ ).తదితరులు పాల్గొన్నారు.

## స్మార్ట్ రేషన్ కార్డులు పంపిణి చేసిన గోజెగావ్ సర్పంచ్ భరత్ రాథోడ్

మద్నూర్ / సెప్టెంబర్ 08 ( అక్షరం న్యూస్ - కామారెడ్డి )

మద్నూర్ మండలం గోజే గావ్ గ్రామ పంచాయతీ అదనపు గ్రామమైన సోనాల గ్రామంలో స్మార్ట్ రేషన్ కార్డులు పంపిణి చేయడం జరిగిందని సర్పంచ్ భరత్ రాథోడ్ తెలిపారు. మంగళవారం రోజున సోనాల ప్రైమరి పాఠశాల ఆవరణలో గ్రామనికి చెందిన లబ్దిదారులకు స్మార్ట్ రేషన్ కార్డులు తహసీల్దార్ ముజీబ్ ద్వారా పంపిణి చేశారు. గోజెగావ్ సర్పంచ్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రజా పాలన ద్వారా అర్హులైన వారికి నూతన రేషన్ కార్డులు మంజూరు చేసి వారికి నేల నేల సన్న బియ్యం అందిస్తున్న విషయాన్ని తెలియ జెశారు. గత బి ఆర్ ఎస్ 10 సంవత్సరాల పాలనలో పేదలకు ఒక్క నూతన రేషన్ కార్డు ఇవ్వకుండా పేదల కడుపును పొట్ట పెట్టుకోవడం జరిగిందని తెలిపారు. బడుగు బలహీన వర్గాల సంక్షేమం, అభివృద్ధి కోసం కేవలం కాంగ్రెస్ ప్రభుత్వం పాటు పాడుతాదని తెలిపారు. గ్రామ గ్రామాన వాడ వాడ కు నూతన ఇందిరమ్మ ఇండ్లు నూతన రేషన్ కార్డులు పేదలకు కాంగ్రెస్ ప్రభుత్వ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రజా పాలన, జుక్కల్ ఎమ్మెల్యే కాంతారావు ఆధ్వర్యంలో ఇచ్చినా విషయాన్ని



గుర్తు చేశారు. పేదలకు అండగా కాంగ్రెస్ ప్రభుత్వం అందిస్తుంది తప్ప ఇతర పార్టీ లు మోసం చేస్తాయని తెలిపారు. ఈ కార్యక్రమం లో గోజే గావ్ సర్పంచ్ భారత్ రాథోడ్, పార్టీ మండల అధ్యక్షుడు దరస్వర్ సాయిలు, మద్నూర్ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ శివాజీ రాథోడ్, మీర్జాపూర్ ఆలయం చైర్మన్ రామ్ పటేల్, సూసైటీ చైర్మన్ శ్రీనివాస్ పటేల్, రాజు పటేల్ ( సోనాల ), సంతోష్ పటేల్ ( కొడ్చిరా మాజీ సర్పంచ్ ), తదితరులు ఉన్నారు.

# స్పీకర్‌పై అనుచిత వ్యాఖ్యలు తగవు

• ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు వేల్పుల ప్రశాంత్




హన్మకొండ జిల్లా/భీమదేవరపల్లి/ సెప్టెంబర్ 08/అక్షరం న్యూస్:-

తెలంగాణ శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్‌కుమార్‌ను ఉద్దేశించి ఎమ్మెల్సీ తాతా మధుసూదన్ అనుచిత వ్యాఖ్యలు అసభ్య పదజాలం ఉపయోగించడాన్ని ఎమ్మార్పీఎస్ భీమదేవరపల్లి మండల అధ్యక్షుడు వేల్పుల ప్రశాంత్ తీవ్రంగా ఖండించారు. మంగళవారం భీమదేవరపల్లి మండల కేంద్రంలో ఆయన మాట్లాడుతూ.. ప్రజాస్వామ్య వ్యవస్థలో శాసనసభ స్పీకర్ పదవికి ప్రత్యేక గౌరవం హోదా ఉంటాయని అన్నారు.రాజకీయ విభేదాలు ఉన్నప్పటికీ రాజ్యాంగబద్ధ పదవిలో ఉన్న వ్యక్తిపై వ్యక్తిగతంగా, అసభ్యకరమైన పదజాలంతో విమర్శలు చేయడం ప్రజాస్వామ్య విలువలకు విరుద్ధమని పేర్కొన్నారు. దళిత సామాజిక వర్గానికి చెందిన గడ్డం ప్రసాద్‌కుమార్ శాసనసభ స్పీకర్‌గా బాధ్యతలు నిర్వహిస్తున్న విషయాన్ని ప్రతి ఒక్కరూ గుర్తుంచుకోవాలని సూచించారు.స్పీకర్‌పై చేసిన వ్యాఖ్యలు దళిత సమాజాన్ని కూడా బాధించేలా ఉన్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఇలాంటి వ్యాఖ్యలు సామాజికంగా ఉద్రిక్తతలకు దారితీసే అవకాశం ఉందని రాజకీయ నాయకులు బాధ్యతాయుతంగా వ్యవహరించాలని కోరారు.ఎమ్మెల్సీ తాతా మధుసూదన్ తన వ్యాఖ్యలను వెంటనే వెనక్కి తీసుకుని స్పీకర్ గడ్డం ప్రసాద్‌కుమార్‌కు, దళిత సమాజానికి బహిరంగంగా క్షమాపణ చెప్పాలని వేల్పుల ప్రశాంత్ డిమాండ్ చేశారు. భవిష్యత్తులో రాజ్యాంగబద్ధ పదవుల్లో ఉన్నవారిపై అనుచిత వ్యాఖ్యలు చేయకుండా రాజకీయ నాయకులు సంయమనం పాటించాలని కోరారు. పదవుల గౌరవాన్ని కాపాడటంతో పాటు సామాజిక సామరస్యాన్ని పరిరక్షించాల్సిన బాధ్యత అందరిపైనా ఉందని ఆయన పేర్కొన్నారు.

## దళిత స్పీకర్ పై అనుచిత వ్యాఖ్యలు చేసిన ఎమ్మెల్సీ పై చర్యలు తీసుకోవాలి

• తెలంగాణ అంబేద్కర్ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చెప్యాల ప్రకాష్..




హన్మకొండ జిల్లా/భీమదేవరపల్లి/ సెప్టెంబర్ 08/అక్షరం న్యూస్:-

శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్‌కుమార్‌ను ఉద్దేశించి ఎమ్మెల్సీ తాతా మధు చేసిన అనుచిత వ్యాఖ్యలను తెలంగాణ అంబేద్కర్ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చెప్యాల ప్రకాష్ తీవ్రంగా ఖండించారు. మంగళవారం ముల్కనూర్‌లో ఆయన మాట్లాడుతూ ప్రజాస్వామ్య వ్యవస్థలో అత్యున్నత గౌరవం కలిగిన స్పీకర్ పదవిని అవమానించేలా వ్యాఖ్యలు చేయడం బాధాకరమన్నారు. దళిత స్పీకర్‌ను అవమానించడం అంటే దళిత సమాజం ఆత్మగౌరవాన్ని దెబ్బతీయడమేనని పేర్కొన్నారు.తాతా మధుపై వర్తించే చట్టాల ప్రకారం ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ చట్టం కింద కేసు నమోదు చేసి కఠిన చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ ఘటనలో పాల్గొన్న నవీన్‌రెడ్డిపై కూడా చట్టపరమైన చర్యలు తీసుకోవాలన్నారు. తాతా మధు దళిత సమాజానికి బహిరంగ క్షమాపణ చెప్పాలని అవసరమైతే ఆయన ఎమ్మెల్సీ సభ్యత్వంపై చర్యలు తీసుకోవాలని కోరారు. కార్యక్రమంలో బొల్లంపల్లి రాజయ్య, కొయ్యడ రమేష్, గంగారపు రవి, ఎండ్లూరి సుశాంత్ తదితరులు పాల్గొన్నారు.

## 18 న మహా ధర్నా ను విజయవంతం చేయండి-తుడుం దెబ్బ పిలుపు

•కొత్తగూడ మండల కేంద్రం లో కరపత్రం ఆవిష్కరణలి

• జాబితా నుండి లంబాడి లను తొలిగించుటకు కమిషన్

•నియమించాలి-తుడుం దెబ్బ జాతీయ అధ్యక్షులు వట్టం ఉపేందర్‌లి



మహబూబాబాద్ జిల్లా/ కొత్తగూడ/ ఆగష్టు 8(అక్షరం న్యూస్ ) మహబూబాబాద్ జిల్లా కొత్తగూడ మండలం లో ఆదివాసీ ఆత్మ గోషా కరపత్రం ఆవిష్కరణ చేయడం జరిగింది అనంతరం తుడుం దెబ్బ జాతీయ అధ్యక్షులు వట్టం ఉపేందర్, జాతీయ ప్రధాన కార్యదర్శి రమణాల లక్ష్మయ్య మాట్లాడుతూ

సెప్టెంబర్ 18 న తెలంగాణ రాష్ట్ర రాజధాని హైదరాబాద్ ఇంద్ర పార్క్ లో లిఆదివాసీ ఆత్మ గోషా మహా ధర్నాలి కార్యక్రమం షెడ్యూల్ తెగల జాబితా నుండి (ూ ల నుండి) లంబాడి లను తొలిగించుటకు రాష్ట్ర ప్రభుత్వం వెంటనే కమిషన్ నియమించాలని ఇంద్ర పార్క్ వద్ద జరుగు మహ ధర్నా ను విజయవంతం చేయాలని ఆదివాసీ హక్కుల పోరాట సమితి తుడుం దెబ్బ, ఆధార్ సోసైటీ, ూజుఔజూ సంఘాలు పిలుపునిస్తున్నాయితెలంగాణ రాష్ట్రంలో భారత రాజ్యాంగానికి విరుద్ధంగా లంబాడీలను ూ జాబితాలో చేర్చడంతో రాజస్థాన్ లో ూజ,మహారాష్ట్రలో ఉన్న బీసీలు, కర్ణాటకలో ఉన్న ఎస్సీలు విపరీతంగా తెలంగాణ ప్రాంతానికి వలస వచ్చి ఆదివాసులకు అందవలసిన విద్య ఉద్యోగ రాజకీయ పరమైన రిజర్వేషన్ కొల్లగొడుతున్నారని వెంటనే తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం లంబాడీలను ఎస్టీ జాబితా నుండి తొలగించుటకు కమిషన్ నియమించేంతవరకు తెలంగాణ రాష్ట్రంలో ఉన్న ఆదివాసీలు ఐక్యంగా ఉద్యమించి పోరాటం చేయాలని తెలంగాణ రాష్ట్ర నడి బొడ్డులో ఇంద్ర పార్క్ వద్ద జరిగే ఆదివాసీల లిఆత్మ గోషా మహా ధర్నాకులి ఆదివాసీ ప్రజలు,విద్యార్థులు, ఉద్యోగులు మహిళలు ప్రజా స్వామిక వదులు వేలాదిగా కదిలిరవాలని పిలుపునిస్తున్నాం.ఈ కార్యక్రమం లో ఆదివాసీ హక్కుల పోరాట సమితి తుడుం దెబ్బ జాతీయ అధ్యక్షులు వట్టం ఉపేందర్, రమణాల లక్ష్మయ్య తుడుం దెబ్బ జాతీయ ప్రధాన కార్యదర్శి, తుడుం దెబ్బ రాష్ట్ర ఉపాధ్యక్షులు బుర్క యాదగిరి, వట్టం కన్నయ్య, పూనెం సందీప్ తుడుం దెబ్బ మండల అధ్యక్షులు కొత్తగూడ, మల్లెల సారయ్య కొత్తగూడ మండల ప్రధాన కార్యదర్శి, తుడుం దెబ్బ మండల కమిటీ సభ్యులు ఈసం వెంకన్న, బీజ్జ సందీప్,బుర్క శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు

## నేత్రాలను దానం చేయడం ద్వారా మరొకరి జీవితాల్లో వెలుగు నింపవచ్చు సిఐ రంజిత్ రారావు




ఓదెల పెద్దపల్లి సెప్టెంబర్ 08 అక్షరం న్యూస్

41 వ జాతీయ నేత్రదాన పక్షోత్సవాల ముగింపు కార్యక్రమాన్ని పోత్కపల్లి పోలీస్ స్టేషన్ ఘనంగా నిర్వహించారు సదాశయ ఫౌండేషన్ జాతీయ కార్యదర్శి డాక్టర్ మేర్గు భీష్మాచారి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు ఓదెలలో అత్యధికంగా 280 నేత్రదానాలు 5 అవయవ దానాలు 4 శరీర దానాలు చేసి ఆదర్శంగా నిలిచారని అతిథులు పేర్కొన్నారు కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సుల్తానాబాద్ సర్కిల్ ఇన్స్పెక్టర్ .రంజిత్ రావు ఎస్సై సనత్ రెడ్డిల నేత్రదాన అవగాహన కరపత్రాలను ఆవిష్కరించారు

ఈ సందర్భంగా సి.ఐ రంజిత్ రావు స్వయంగా నేత్రదానానికి అంగీకరిస్తూ సంబంధిత విల్ ఫామ్ .సంకల్ప పత్రం నిర్వాహకులకు అందజేసి అందరికీ ఆదర్శంగా నిలిచారు అనంతరం సిఐ రంజిత్ రావు మాట్లాడుతూ మరణానంతరం నేత్రాలను దానం చేయడం ద్వారా మరొకరికి చూపునిచ్చి వారి జీవితాల్లో వెలుగులు నింపవచ్చని పేర్కొన్నారు నేత్రదానంపై సమాజంలో విస్తృత అవగాహన కలగాలని కోరారు ఈ కార్యక్రమంలో ఓదెల మాజీ సర్పంచ్ ఆకుల మహేందర్ జాతీయ కార్యదర్శి డాక్టర్ భీష్మాచారి ఫౌండేషన్ టీం సభ్యులు క్యాతం మల్లేశం ఇప్పనపల్లి వెంకటేశ్వర్లు డాక్టర్ వేణు వేణు సారంగం తదితరులు ఉన్నారు

## పెద్దమ్మతల్లి దేవాలయానికి ఎల్ఈడి స్క్రీన్ బోర్డు వితరణ



ఓదెల పెద్దపల్లి సెప్టెంబర్ 08 అక్షరం న్యూస్

ఓదెల మండలంలోని ఉప్పరపల్లె గ్రామంలో ముదిరాజుల ఆరాధ్య దైవమైన పెద్దమ్మతల్లి దేవాలయానికి ఎల్ఈడి స్క్రీన్ బోర్డును బహుకరించిన జిల్లా మత్స్య పారిశ్రామిక సహకార సంఘం డైరెక్టర్ చిట్ల శ్రీనివాస్ ముదిరాజ్ ఈ సందర్భంగా శ్రీనివాస్ ముదిరాజ్ మాట్లాడుతూ ఉప్పరపల్లి గ్రామంలో పెద్దమ్మ తల్లి బోనాల సందర్భంగా ఎల్ఈడి స్క్రీన్ బోర్డ్ అందించడం చాలా సంతోషంగా ఉందని పెద్దమ్మ తల్లి ఆశీస్సులతో ముదిరాజ్ కుల బాంధవులు ఆయురారోగ్యాలతో అష్టైశ్వర్యాలతో సంతోషంగా ఉండాలని ఆ తల్లి ఆశీస్సులు ప్రతి ఒక్కరిపై ఉండాలని అన్నారు ఈ సందర్భంగా ముదిరాజు అధ్యక్షులు పాలకవర్గం చిట్ల శ్రీనివాస్ ముదిరాజ్ కు శాలువాతో ఘనంగా సన్మానం చేసి అమ్మవారి తీర్థ ప్రసాదములు అందించారు ఈ సందర్భంగా ముదిరాజ్ సంఘం నాయకులు మాట్లాడుతూ పెద్దమ్మ తల్లి ఆలయానికి పెద్ద మనసుతో ఎల్ఈడి స్క్రీన్ బోర్డు అందించినందుకు శ్రీనివాస్ ముదిరాజ్ కు ప్రత్యేక ధన్యవాదాలు అదేవిధంగా ముదిరాజ్ సంఘం తరఫున ఎప్పటికీ గుర్తుండిపోయే విధంగా మాకు ఎల్ఈడిని బహుకరించినందుకు ఎంతో సంతోషంగా ఉందని పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో ముదిరాజ్ సంఘం అధ్యక్షులు కనుకుంట్ల సాయిలు ముదిరాజ్ తోపాటు కుమార్ ముదిరాజ్ స్వామి ముదిరాజ్ పోషాలు ముదిరాజ్ రాజ్ కుమార్ ముదిరాజ్ సతీష్ ముదిరాజ్. చిన్న పోషాలు ముదిరాజ్ పెద్ద స్వామి ముదిరాజ్. చిలుక దస్తగిరి ముదిరాజ్ . రామస్వామి ముదిరాజ్ తో పాటు కుల బాంధవులు పాల్గొన్నారు

## ముస్తాబాద్ లో కాంగ్రెస్ ఎస్సీ సెల్ ఆధ్వర్యంలో ఆందోళన



రాజన్న సిరిసిల్ల /ముస్తాబాద్ /సెప్టెంబర్ -08(అక్షరం న్యూస్ )

అసెంబ్లీ ప్రాంగణం వద్ద దళిత స్పీకర్ గడ్డం ప్రసాద్ ను ఉద్దేశించి బీ ఆర్ ఎస్ ఎమ్మెల్సీ తాతా మధు అసభ్యకరమైన తీవ్ర మైన పదజాలం తో వాఖ్యలు చేయడం అత్యంత బాధాకరమని ముస్తాబాద్ మండల కాంగ్రెస్ ఎస్సి సెల్ అధ్యక్షులు కాంపల్లి శ్రీనివాస్ తీవ్రంగా ఖండించారు. పార్టీ శ్రేణులతో కలసి స్థానిక అంబేద్కర్ విగ్రహం కు వినతి పత్రం అందచేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడు తు దళిత వర్గానికి చెందిన వ్యక్తి కి అత్యున్నత స్పీకర్ పదవి దక్కడన్ని బీ ఆర్ ఎస్ నాయకులు ఓర్చుకోలేక పోతున్నారని విమర్శించారు.తాతా మధు వాక్యాలు ప్రజాస్వామ్యం కు, శాసన వ్యవస్థ గౌరవనికి తీవ్ర భంగం కలిగించేలా ఉన్నాయి అన్నారు. ఫామ్ హౌస్ లో కెసిఆర్ జరిపిన చర్చల ప్రభావమే బీ ఆర్ ఎస్ నేతల వాక్యల్లో కనిపిస్తుంది అన్నారు. వెంటనే భర్తరఫ్ చేయాలనీ డిమాండ్ చేశారు ఈ కార్యక్రమం లో ఎస్సి సెల్ సభ్యులు పాల్గొన్నారు

## పల్లె ప్రజలకు మెరుగైన వైద్యం అందించడం కోసం ఉచిత వైద్య శిబిరం. సర్పంచ్




ఓదెల పెద్దపల్లి సెప్టెంబర్ 08 అక్షరం న్యూస్

ఓదెల మండలంలోని పిట్టల ఎల్లయ్య పల్లె గ్రామంలో కరీంనగర్ మెడికవర్ హాస్పిటల్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేశారు ఈ వైద్య శిబిరాన్ని స్థానిక సర్పంచ్. సర్పంచ్ల ఫోరం మండల అధ్యక్షులు పిట్టల సరిత రవికుమార్ ముదిరాజ్ ప్రారంభించారు గ్రామీణ ప్రాంత ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలను చేరువ చేయాలనే ఉద్దేశంతో మంగళవారం పిట్టల ఎల్లయ్యపల్లెలో ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. ఆసుపత్రి చేపడుతున్న కార్పొరేట్ సామాజిక బాధ్యత సీఎస్ఆర్ కార్యక్రమాల్లో భాగంగా నిర్వహించిన ఈ శిబిరానికి గ్రామస్తుల మంచి స్పందన లభించింది. సుమారు 150 మంది శిబిరానికి హాజరై వైద్య సేవలను పొందారు. గ్రామ సర్పంచ్ పిట్టల సరిత రవికుమార్ మాట్లాడుతూ.. కార్పొరేట్ ఆసుపత్రుల్లో అందే సూపర్ స్పెషాలిటీ వైద్య సేవలను గ్రామీణ ప్రజల చెంతకే తీసుకురావడం అభినందనీయమన్నారు. మారుమూల ప్రాంతాల్లో నివసించే ప్రజలకు వైద్య పరీక్షలు, నిపుణుల సూచనలు అందుబాటులోకి రావడం వల్ల అనారోగ్య సమస్యలను తొలిదశలోనే గుర్తించే అవకాశం ఉంటుందని పేర్కొన్నారు. శిబిరంలో వైద్యులు గ్రామస్తులకు అవసరమైన ఆరోగ్య పరీక్షలు నిర్వహించారు. బీపీ, షుగర్ పరీక్షలతో పాటు ఈసీజీ, రక్త పరీక్షలు చేశారు. వివిధ అనారోగ్య సమస్యలతో వచ్చిన వారికి వైద్యులు పరీక్షించి తగిన సలహాలు, సూచనలు అందించారు. అవసరమైన మందులను సైతం ఉచితంగా పంపిణీ చేశారు. ఆరోగ్యంపై అవగాహన పెంచడంతో పాటు వ్యాధులను ముందుగానే గుర్తించి తగిన వైద్యం పొందేలా ప్రజలను ప్రోత్సహించడం తమ లక్ష్యమని నిర్వాహకులు పేర్కొన్నారు. మెడికవర్ సెంటర్ హెడ్ గుర్రం కిరణ్ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో ఉపసర్పంచ్ పెండెం శ్రీకాంత్, ఆసుపత్రి మార్కెటింగ్ మేనేజర్ కోట కరుణాకర్, అబ్దుల్ వకీల్, విద్యాసాగర్, రాకేష్ తదితరులు పాల్గొన్నారు.

# బొగ్గు గ్యాసిఫికేషన్‌లో తెలంగాణకు భారీ అవకాశం

•సింగరేణి, ఆర్ఎఫ్‌సీఎల్ కూడా దరఖాస్తు చేయాలి



జ్యోతినగర్, ఎన్టీపీసీ సెప్టెంబర్ 8 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్:

దేశీయ బొగ్గును విలువైన ఉత్పత్తులుగా మార్చే దిశగా కేంద్ర ప్రభుత్వం చేపట్టిన రూ.37,500 కోట్ల బొగ్గు గ్యాసిఫికేషన్ పథకానికి భారీ స్పందన లభించింది. తొలి విడతలో ఏడు దరఖాస్తులు అందగా, అదానీ ఎంటర్‌ప్రైజెస్ మూడు ప్రతిపాదనలతో ముందుకు వచ్చింది. ఎన్టీపీసీ సింథటిక్ సహజ వాయువు ప్రాజెక్టు కోసం దరఖాస్తు చేయగా, ఇతర సంస్థలు యూరియా, సంశ్లేషణ వాయువు, ప్రత్యక్ష తగ్గింపు ఇనుము తదితర ఉత్పత్తుల కోసం ప్రతిపాదనలు సమర్పించాయి. కోల్ ఇండియా లిమిటెడ్ ఈ పథకంలో కొన్ని మార్పులు సూచించింది.కేంద్ర ప్రభుత్వం మే 2026లో ఆమోదించిన ఈ పథకం ద్వారా ఉపరితల బొగ్గు, లిగ్నైట్‌ను గ్యాసిఫికేషన్ చేసి సంశ్లేషణ వాయువు, అమోనియా, యూరియా, మిథనాల్, కృత్రిమ సహజ వాయువు, రసాయనాలు వంటి అధిక విలువ కలిగిన ఉత్పత్తుల తయారీకి ప్రోత్సాహం ఇవ్వనుంది. 2030 నాటికి దేశంలో 10 కోట్ల టన్నుల బొగ్గు గ్యాసిఫికేషన్ సామర్థ్యాన్ని సాధించాలనే లక్ష్యంలో భాగంగా కొత్త పథకం ద్వారా 7.5 కోట్ల టన్నుల సామర్థ్యాన్ని అభివృద్ధి చేయాలని కేంద్రం లక్ష్యంగా పెట్టుకుంది. ఈ పథకం ద్వారా రూ.2.5 లక్షల కోట్ల నుంచి రూ.3 లక్షల కోట్ల వరకు పెట్టుబడులు వచ్చే అవకాశం ఉందని అంచనా వేస్తున్నారు.ఈ పరిణామం తెలంగాణకు కూడా ఎంతో కీలకంగా మారే అవకాశం ఉంది. రాష్ట్రానికి సొంతంగా భారీ బొగ్గు వనరులు ఉన్న నేపథ్యంలో సింగరేణి కాలరీస్ సంస్థ ఈ పథకంలోకి అడుగుపెడితే బొగ్గును కేవలం ఇంధనంగా విక్రయించడం కాకుండా విలువ ఆధారిత ఉత్పత్తులుగా మార్చే అవకాశం లభిస్తుంది. యూరియా, సంశ్లేషణ వాయువు, కృత్రిమ సహజ వాయువు, రసాయనాలు వంటి ఉత్పత్తుల తయారీకి బొగ్గును వినియోగించడం ద్వారా సింగరేణికి భవిష్యత్‌లో కొత్త వ్యాపార అవకాశాలు ఏర్పడే అవకాశం ఉంది.అదేవిధంగా రామగుండంలో ఉన్న రామగుండం ఎరువులు, రసాయనాల కర్మాగారం కూడా ఈ అవకాశాన్ని పరిశీలించాల్సిన అవసరం ఉంది. ప్రస్తుతం ఆర్ఎఫ్‌సీఎల్ సహజ వాయువు ఆధారంగా అమోనియా, యూరియా ఉత్పత్తి చేస్తోంది. సంస్థ రూపకల్పన సామర్థ్యం రోజుకు 2,200 టన్నుల అమోనియా, 3,850 టన్నుల యూరియాగా ఉంది.దేశంలో దిగుమతి చేసుకునే సహజ వాయువు, యూరియా, ఇతర ముడి పదార్థాలపై ఆధారపడటాన్ని తగ్గించడమే కేంద్ర పథకం ప్రధాన ఉద్దేశాల్లో ఒకటి. ఈ నేపథ్యంలో బొగ్గు ఆధారిత గ్యాసిఫికేషన్ సాంకేతికతను ఉపయోగించి ఎరువుల తయారీకి అవకాశాలను ఆర్ఎఫ్‌సీఎల్ పరిశీలిస్తే రామగుండం పారిశ్రామిక ప్రాంతానికి మరింత ప్రాధాన్యం లభించే అవకాశం ఉంది.అదానీ, ఎన్టీపీసీ వంటి సంస్థలు ఇప్పటికే పోటీకి దిగిన సమయంలో తెలంగాణకు చెందిన సింగరేణి, ఆర్ఎఫ్‌సీఎల్ వెనుకబడకూడదనే అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. కేంద్రం రెండో విడత దరఖాస్తుల ప్రక్రియను కూడా ప్రారంభించిన నేపథ్యంలో తెలంగాణ సంస్థలు తమ సామర్థ్యాలు, బొగ్గు లభ్యత, ఇప్పటికే ఉన్న మౌలిక వసతులను ఆధారంగా చేసుకుని తగిన ప్రాజెక్టు ప్రతిపాదనలను సిద్ధం చేయాల్సిన అవసరం ఉందని పారిశ్రామిక వర్గాలు సూచిస్తున్నాయి.సింగరేణి బొగ్గు, రామగుండం ఎరువుల కర్మాగారం, ఎన్టీపీసీ విద్యుత్ ఉత్పత్తి సామర్థ్యాలు పరస్పరం అనుసంధానమైతే రామగుండం--పెద్దపల్లి ప్రాంతాన్ని బొగ్గు ఆధారిత విలువ ఆధారిత పరిశ్రమలకు ప్రధాన కేంద్రంగా తీర్చిదిద్దే అవకాశం ఉందని స్థానికంగా చర్చ జరుగుతోంది. కేంద్ర పథకాన్ని సద్వినియోగం చేసుకునేందుకు రాష్ట్ర ప్రభుత్వం, సింగరేణి, ఆర్ఎఫ్‌సీఎల్ సమన్వయంతో ముందడుగు వేస్తే తెలంగాణకు పెట్టుబడులు, ఉపాధి అవకాశాలతో పాటు బొగ్గుకు అదనపు విలువ చేకూరే అవకాశం ఉంటుంది.

# సింగరేణి బొగ్గుతో తెలంగాణ విద్యుత్‌కు భరోసా



జ్యోతినగర్, ఎన్టీపీసీ సెప్టెంబర్ 8 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్ :

తెలంగాణ విద్యుత్ అవసరాలకు సింగరేణి సంస్థ అత్యధిక ప్రాధాన్యం ఇస్తోంది. దేశవ్యాప్తంగా విద్యుత్ డిమాండ్ పెరిగి, ఇతర రాష్ట్రాల నుంచి బొగ్గు కోసం వినతులు వస్తున్నప్పటికీ స్వరాష్ట్ర ప్రయోజనాలకే పెద్దపీట వేస్తోంది. ఆగస్టులో దేశంలోని విద్యుత్ సంస్థలకు సరఫరా చేసిన 40.51 లక్షల టన్నుల బొగ్గులో 36.26 లక్షల టన్నులు తెలంగాణ విద్యుత్ కేంద్రాలకే అందించింది. అంటే మొత్తం సరఫరాలో దాదాపు 90 శాతం రాష్ట్రానికే కేటాయించింది.తెలంగాణలో నిరంతరాయ విద్యుత్ సరఫరాకు అవసరమైన బొగ్గును అందించాలన్న రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు సింగరేణి చర్యలు చేపడుతోంది. విద్యుత్ డిమాండ్ పెరిగిన నేపథ్యంలో ఇతర రాష్ట్రాల వాణిజ్య అవకాశాల కంటే రాష్ట్ర అవసరాలకే ప్రాధాన్యం ఇస్తూ ఉత్పత్తి చేసిన బొగ్గులో సింహభాగాన్ని తెలంగాణ విద్యుత్ కేంద్రాలకు సరఫరా చేస్తోంది. సగటున రోజుకు 1,30,687 టన్నుల బొగ్గును విద్యుత్ కేంద్రాలకు అందిస్తుండగా, ఇందులో తెలంగాణ కేంద్రాలకు 1,16,966 టన్నులు చేరుతున్నాయి.

### తెలంగాణ జెన్‌కోకు 20.16 లక్షల టన్నులు

ఆగస్టులో తెలంగాణ జెన్‌కో పరిధిలోని విద్యుత్ కేంద్రాలకు 382 రైల్వే రేకుల ద్వారా 20,16,356 టన్నుల బొగ్గును సింగరేణి రవాణా చేసింది. ఇది రాష్ట్ర విద్యుత్ కేంద్రాలకు సరఫరా చేసిన మొత్తం బొగ్గులో సుమారు 50 శాతం కావడం విశేషం. కొత్తగూడెం విద్యుత్ కేంద్రానికి 6,99,661 టన్నులు, యాదాద్రి విద్యుత్ కేంద్రానికి 7,99,017 టన్నులు, భూపాలపల్లిలోని కాకతీయ విద్యుత్ కేంద్రానికి 1,02,959 టన్నులు, భద్రాద్రి విద్యుత్ కేంద్రానికి 4,14,719 టన్నుల బొగ్గు అందించింది.

రామగుండం ఎన్టీపీసీ విద్యుత్ కేంద్రాలకు 7,28,164 టన్నులు, ఎన్టీపీసీ తెలంగాణ విద్యుత్ కేంద్రానికి 4,15,839 టన్నులు, సింగరేణి థర్మల్ విద్యుత్ కేంద్రం (జైపూర్)కు 4,65,579 టన్నుల బొగ్గును సరఫరా చేసింది. దీంతో రాష్ట్రంలోని ప్రధాన విద్యుత్ కేంద్రాలకు నిరంతరాయంగా ఇంధనం అందుతోంది.

### ఇతర రాష్ట్రాల నుంచి పెరుగుతున్న డిమాండ్

విద్యుత్ వినియోగం పెరుగుతున్న నేపథ్యంలో సింగరేణి బొగ్గుకు ఇతర రాష్ట్రాల నుంచి కూడా డిమాండ్ పెరిగింది. పశ్చిమబెంగాల్‌లోని దామోదర్ వ్యాలీ కార్పొరేషన్ 10 లక్షల టన్నులు, దుర్గాపూర్‌లోని ఎన్‌టీఈసీఎల్ 12 లక్షల టన్నులు, ఎన్‌ఎస్‌పీసీఎల్--ఝజ్జర్ 10 లక్షల టన్నులు, తమిళనాడులోని ఎన్‌టీఈసీఎల్ 20 లక్షల టన్నుల బొగ్గు కోసం సింగరేణిని కోరుతున్నాయి. అయితే రాష్ట్ర విద్యుత్ అవసరాలను దృష్టిలో ఉంచుకొని ఈ డిమాండ్లకు ప్రాధాన్యం ఇవ్వకుండా తెలంగాణ విద్యుత్ కేంద్రాలకు సరఫరా కొనసాగిస్తోంది.

### నైనీ బొగ్గును కూడా రాష్ట్రానికే

ఒడిశాలోని నైనీ బొగ్గు గని నుంచి వెలికితీస్తున్న బొగ్గును కూడా సింగరేణి స్వరాష్ట్ర అవసరాలకు తరలిస్తోంది. ఇప్పటికే సింగరేణి థర్మల్ విద్యుత్ కేంద్రానికి, యాదాద్రి విద్యుత్ కేంద్రానికి ఒక్కొక్క రైల్వే రేకు ద్వారా బొగ్గును సరఫరా చేసింది. నైనీలో ప్రస్తుతం 15 లక్షల టన్నుల బొగ్గు వెలికితీయడానికి సిద్ధంగా ఉన్నప్పటికీ, రాత్రి వేళల్లో మాత్రమే బొగ్గును రైల్వే సైడింగ్‌కు తరలించేందుకు అనుమతి ఉండటంతో సరఫరా పెంచడంలో ఇబ్బందులు ఎదురవుతున్నాయి. అయినప్పటికీ రాష్ట్ర అవసరాల కోసం నైనీ బొగ్గును వినియోగించేందుకు సంస్థ చర్యలు కొనసాగిస్తోంది.

### నిరంతర సరఫరాకు ప్రత్యేక పర్యవేక్షణ

రాష్ట్ర విద్యుత్ అవసరాలపై ఉప ముఖ్యమంత్రి, ఇంధన శాఖ మంత్రి భట్టి విక్రమార్క ఆధ్వర్యంలో సింగరేణి సహా ఇంధన సంస్థలతో సమన్వయ సమావేశాలు నిర్వహించి తగినంత బొగ్గు సరఫరాపై మార్గనిర్దేశం చేశారు. ఈ నేపథ్యంలో సింగరేణి యాజమాన్యం బొగ్గు ఉత్పత్తి, రవాణాను పెంచుతోంది. నాణ్యమైన బొగ్గును సకాలంలో విద్యుత్ కేంద్రాలకు అందించేందుకు సంస్థ సీఎండీ డాక్టర్ బుద్ధప్రకాష్ జ్యోతి ఐదుగురు ప్రత్యేక అధికారులను పర్యవేక్షణ కోసం నియమించారు. బొగ్గు ఉత్పత్తి, రవాణా, రైల్వే రేకుల సమకూర్పు, విద్యుత్ కేంద్రాలకు సరఫరా ప్రక్రియను సమన్వయంతో కొనసాగిస్తున్నారు. రాజ్య విద్యుత్ అవసరాలు తీరేలా ఇతర రాష్ట్రాలకు సరఫరాను తగ్గించినట్లు సంస్థ తెలిపింది.

# విద్యార్థులకు షూస్ పంపిణీ చేసిన సర్పంచ్,ఎంపీఓ




రామగిరి( పెద్దపల్లి జిల్లా) సెప్టెంబర్ 8 అక్షరం న్యూస్:

రామగిరి మండలం రత్నాపూర్ గ్రామపంచాయతీ పరిధిలోని రాంనగర్ సెంటినరీ కాలనీ ప్రభుత్వ పాఠశాలలో మంగళవారం విద్యార్థులకు షూస్, సాక్స్ లు పంపిణీ జరిగింది. సర్పంచ్ పల్లె ప్రతిమా పీవీరావు, ఎంపీఓ మోతే సమ్మిరెడ్డి వీటిని విద్యార్థులకు అందజేశారు. ప్రభుత్వము విద్యార్థులకు ఉచితంగా వీటిని అందజేసిందని సర్పంచ్ తెలిపారు. ఈ పాఠశాలకు 75 జతల షూస్ రావడం జరిగిందని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రధాన ఉపాధ్యాయురాలు మారపల్లి ఈశ్వరి, ఉప సర్పంచ్ బాద్రాపు ప్రవళిక ప్రశాంత్, వార్డు సభ్యులు అల్లి రమేష్ బత్తిని ప్రశాంత్,పున్నం మనితేజ, సెక్రెటరీ గంగుల సంతోష్, ఉపాధ్యాయులు బొడ్డు.సతీష్, స్థానిక నాయకులు భోగే సతీష్, అమరగొండ శ్రీనివాస్, సుంచుల సుధాకర్,పిట్ల శేఖర్ పాల్గొన్నారు.

# 23 ఒప్పందాలే కార్మికుల సంక్షేమానికి నిదర్శనం

- ఏ ల్ పి , ఓసీపీ -2 గేట్ మీటింగ్‌లో ఏఐటీయూసీ నేతల వెల్లడి..
- యూనియన్‌లో చేరిన ఐదుగురు కార్మికులు



రామగిరి, పెద్దపెల్లి జిల్లా సెప్టెంబర్ 8 (అక్షరం న్యూస్):

అర్జీ-3 డివిజన్ ని ఏ ల్ పి , ఓసీపీ -2 గనుల వద్ద మంగళవారం ఉదయం ఏఐటీయూసీ ఆధ్వర్యంలో గేట్ మీటింగ్ నిర్వహించారు. ఏ ల్ పి పిట్ సెక్రటరీ గంగాధర్, ఓసీపీ -2 పిట్ సెక్రటరీ ఎం. సురేష్ ఆధ్వర్యంలో జరిగిన ఈ సమావేశానికి ఏఐటీయూసీ ప్రధాన కార్యదర్శి కోరిమీ రాజుకుమార్, డిప్యూటీ ప్రధాన కార్యదర్శి సారయ్య, వైస్ ప్రెసిడెంట్ బండారి క్రాంతి, బ్రాంచ్ సెక్రటరీ ఎం.ఆర్.సి. రెడ్డి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు.ఈ సందర్భంగా ఏఐటీయూసీ నాయకులు మాట్లాడుతూ.. కార్మికుల హక్కులు, సంక్షేమం, భద్రతకు సంబంధించిన 23 ఒప్పందాలు కుదిరాయని, వాటి వివరాలను కార్మికులకు వివరించారు. యాజమాన్యంతో చర్చల ద్వారా సాధించిన ఒప్పందాల వల్ల కార్మికులకు కలిగే ప్రయోజనాలను వారు వివరించారు.ఏఐటీయూసీ సాధించిన ఒప్పందాలు, కార్మికుల సంక్షేమం కోసం చేస్తున్న పోరాటాలకు ఆకర్షితులై దాదాపు ఐదుగురు కార్మికులు ఏఐటీయూసీ యూనియన్‌లో చేరినట్లు నాయకులు తెలిపారు. ఈ సందర్భంగా నూతనంగా యూనియన్‌లో చేరిన కార్మికులకు నాయకులు స్వాగతం పలికారు.ఈ కార్యక్రమంలో సి హె పి పిట్ సెక్రటరీ గంధం శ్రీనివాస్, అసిస్టెంట్ పిట్ సెక్రటరీలు, జీఎం కమిటీ ప్రతినిధులు, వర్క్‌మెన్ ఇన్‌స్పెక్టర్, సేఫ్టీ, వర్క్ కమిటీ సభ్యులు, క్యాంటీన్, టెంపుల్ కమిటీ సభ్యులు, ఏఐటీయూసీ కార్యకర్తలు, కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

# స్పీకర్‌పై వ్యాఖ్యలను ఖండిస్తూ కాంగ్రెస్ నిరసన

- తాతా మధును ఎమ్మెల్సీ పదవి నుంచి తొలగించాలని డిమాండ్



జ్యోతినగర్, ఎన్టీపీసీ సెప్టెంబర్ 8 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్: తెలంగాణ శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్‌పై బీఆర్ఎస్ ఎమ్మెల్సీ తాతా మధు చేసిన అనుచిత వ్యాఖ్యలను ఖండిస్తూ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో మంగళవారం గోదావరిఖని ప్రధాన చౌరస్తాలో భారీ నిరసన నిర్వహించారు. రామగుండం ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ ఆదేశాల మేరకు ఎస్సీ విభాగం కార్పొరేషన్ అధ్యక్షుడు, కార్పొరేటర్ తాళ్లపెల్లి యుగేందర్ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో నాయకులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు నల్ల బ్యాడ్జీలు ధరించి బీఆర్ఎస్‌కు వ్యతిరేకంగా నినాదాలు చేశారు.

ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ, రాజ్యాంగబద్ధమైన స్పీకర్ పదవిపై అనుచిత వ్యాఖ్యలు చేయడం దళిత సమాజాన్ని అవమానించడమేనన్నారు. తాతా మధు వెంటనే తన వ్యాఖ్యలను వెనక్కి తీసుకుని బహిరంగంగా క్షమాపణ చెప్పాలని, ఆయనను ఎమ్మెల్సీ పదవి నుంచి భర్తరఫ్ చేయాలని డిమాండ్ చేశారు. బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ అసెంబ్లీకి హాజరై స్పీకర్‌కు క్షమాపణ చెప్పాలని కోరారు.

ప్రజా సమస్యలపై చర్చించాల్సిన అసెంబ్లీ సమావేశాలకు దూరంగా ఉంటూ ప్రజాధనంతో జీతభత్యాలు తీసుకోవడం సమంజసం కాదని విమర్శించారు. స్పీకర్‌పై వ్యాఖ్యలను వెనక్కి తీసుకోకపోతే విడతల వారీగా మరింత ఉధృతమైన నిరసనలు చేపడతామని హెచ్చరించారు.కార్యక్రమంలో మేయర్ మహంకాళి స్వామి, డిప్యూటీ మేయర్ పాతపెల్లి ఎల్లయ్య, సీనియర్ నాయకులు కాల్వ లింగస్వామి, మాదరబోయిన రవికుమార్, కార్పొరేషన్ అధ్యక్షుడు బొంతల రాజేష్, మారెల్లి రాజిరెడ్డి సుదర్శన్ ముస్తఫా శంకర్ నాయక్ పెద్దిర్ల ప్రకాష్ కార్పొరేటర్లు, మాజీ కార్పొరేటర్లు, అనుబంధ సంఘాల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఆనందంగా గణేష్ ఉత్సవాలు అవాంఛనీయ ఘటనలకు తావులేకుండా సమన్వయంతో నిర్వహిద్దాం, అందరికీ ఆదర్శంగా నిలుదాం

- వినాయక విగ్రహాల ఏర్పాటుకు పోలీసుల అనుమతి తప్పనిసరి: పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝూ




జ్యోతి నగర్ ఎన్టిపిసి సెప్టెంబర్ 8 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్

గణేష్ చతుర్థి పర్వదినం సందర్భంగా ఈ నెల 14న ప్రారంభమయ్యే గణేష్ ఉత్సవాలు, 25న నిర్వహించే గణేష్ విగ్రహాల నిమజ్జనంతో ముగియనున్న నేపథ్యంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా ప్రశాంత వాతావరణంలో ఉత్సవాలను శాంతియుతంగా నిర్వహించేందుకు ముందస్తు చర్యల్లో భాగంగా పటిష్ఠమైన భద్రతా ఏర్పాట్లు చేస్తున్నట్లు రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝూ తెలిపారు.

మంగళవారం రామగుండం పోలీస్ కమిషనరేట్ పరిధిలోని మంచిర్యాల, పెద్దపల్లి జోన్‌లకు చెందిన హిందూ మత పెద్దలు,గణేష్ మండపాల నిర్వాహకులు, ఉత్సవ కమిటీ సభ్యులతో పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝూ అధ్యక్షతన కాన్ఫరెన్స్ హాల్‌లో సమన్వయ సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా సీపీ అంబర్ కిషోర్ ఝూ మాట్లాడుతూ: ప్రతి పండుగను ప్రశాంత వాతావరణంలో శాంతియుతంగా నిర్వహించాలనే ఉద్దేశంతో ఈ సమన్వయ సమావేశాన్ని ఏర్పాటు చేసినట్లు తెలిపారు.ఈ నెల 14న గణేష్ చతుర్థి, 25న గణేష్ విగ్రహాల నిమజ్జనం ఉంటుందని, విగ్రహాల ఏర్పాటు నుంచి మండపాల నిర్వహణ,విగ్రహాల రవాణా,భక్తుల రద్దీ నియంత్రణ, శోభాయాత్ర, నిమజ్జనం వరకు ప్రతి దశలో భద్రతకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు.తెలంగాణ పోలీస్ శాఖ గణేష్ మండపాల వివరాలను సేకరించి,వాటిని పర్యవేక్షించేందుకు ప్రత్యేక ఆన్‌లైన్ రిజిస్ట్రేషన్ పోర్టల్‌ను అందుబాటులోకి తీసుకువచ్చిందన్నారు.కమిషనరేట్ పరిధిలోని ఆయా పోలీస్ స్టేషన్ల పరిధిలో ఏర్పాటు చేసే మండపాలు, విగ్రహం ఎత్తు, వాహనాల ఎత్తు, నిర్వాహకుల వివరాలు, శోభాయాత్ర రూట్, నిమజ్జనానికి ఉపయోగించే వాహనాలు తదితర వివరాలను ఆన్‌లైన్‌లో నమోదు చేయాల్సి ఉంటుందన్నారు.వినాయక విగ్రహాలను ఏర్పాటు చేసుకునే నిర్వాహకులు పూర్తి వివరాలతో సంబంధిత పోలీస్ స్టేషన్‌ను సంప్రదించి తప్పనిసరిగా అనుమతి తీసుకోవాలని సీపీ సూచించారు. ఆన్‌లైన్ రిజిస్ట్రేషన్ ద్వారా ప్రతి మండపాన్ని జియోట్యాగింగ్ చేసి 'టీజీ-కాప్' పోర్టల్‌లో అప్‌లోడ్ చేస్తామని తెలిపారు. జియోట్యాగింగ్ ద్వారా సంబంధిత ఎస్‌హెచ్‌ఓలు మండపాల వద్ద పరిస్థితులను ఎప్పటికప్పుడు సమీక్షించేందుకు వీలుంటుందన్నారు. నిమజ్జన సమయంలో ఎలాంటి అవాంతరాలు లేకుండా శోభాయాత్ర సాఫీగా సాగేలా రూట్ మ్యాప్‌ను సిద్ధం చేసి, ఏర్పాట్లను పర్యవేక్షిస్తామని తెలిపారు.మండపాల నిర్వాహకులు తప్పనిసరిగా పాటించాల్సిన సూచనలు:

- గణేష్ మండపాల వద్ద జరిగే కార్యక్రమాలకు బాధ్యత వహిస్తూ ప్రతి మండప కమిటీ అధ్యక్షుడు ధ్రువీకరణ పత్రాన్ని సమర్పించాలి. మండపాల వద్ద తప్పనిసరిగా సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలి. పోలీసులు నిరంతరం నిఘా ఉంచుతారు.
- గణేష్ మండపాలను ప్రజల వాహనాల రాకపోకలకు, అత్యవసర వాహనాల రాకపోకలకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా, ట్రాఫిక్‌కు అంతరాయం లేకుండా ఏర్పాటు చేసుకోవాలి.
- ప్రతి విగ్రహం వద్ద 24 గంటలు ఇద్దరు వ్యక్తులు తప్పనిసరిగా అందుబాటులో ఉండాలి. పాయింట్ బుక్ ఏర్పాటు చేసి, బ్లూ కోట్స్, పెట్రోల్ కార్ సిబ్బంది ద్వారా మండపాలను నిరంతరం తనిఖీ చేస్తారు.
- మండపాల పేరుతో ఎలాంటి లక్కీ డ్రాలు నిర్వహించకూడదు.అలాగే జూదం నిర్వహించరాదు. ఎవరినీ బలవంతంగా చందాలు అడగకూడదు.
- గణేష్ మండపాల వద్దకు ఎవరూ మద్యం సేవించి రాకుండా నిర్వాహకులు చర్యలు తీసుకోవాలి. ఎలాంటి చట్టవ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడకూడదు.
- విద్యుత్ శాఖ నుంచి తప్పనిసరిగా అనుమతి తీసుకోవాలి. అనుమతి లేకుండా మండపాలకు విద్యుత్ కనెక్షన్ ఏర్పాటు చేయకూడదు. విద్యుత్ కనెక్షన్లు, లైట్ల ఏర్పాటులో నాణ్యమైన వైర్లు, పరికరాలను మాత్రమే వినియోగించాలి. విద్యుత్ షార్ట్ సర్క్యూట్,అగ్ని ప్రమాదాలు జరగకుండా ముందస్తు భద్రతా చర్యలు చేపట్టాలి. అవసరమైన ప్రదేశాల్లో ఫైర్ ఎక్స్‌టింగ్విషర్లు, ఫైర్ బాల్స్,నీటి బకెట్లు అందుబాటులో ఉంచాలి.
- విగ్రహాలు ఏర్పాటు చేసే ప్రాంతాలు, పరిసర ప్రాంతాలు, నిమజ్జనానికి వెళ్లే మార్గాల్లో ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ముందుగానే తగిన చర్యలు తీసుకోవాలి.
- డీజేలు ఏర్పాటు చేసి ప్రజలకు ఇబ్బంది కలిగించకూడదు. ఇతర మతాలను కించపరిచే విధంగా ప్రసంగాలు చేయడం, పాటలు పాడడం లేదా ప్రసారం చేయడం వంటి వాటికి పూర్తిగా దూరంగా ఉండాలి. ఉత్సవాలను సాంస్కృతిక, ఆధ్యాత్మిక కార్యక్రమాలతో ప్రశాంతంగా నిర్వహించుకోవాలి.
- సోషల్ మీడియా ద్వారా అసత్య ప్రచారాలు, పుకార్లు లేదా ఇతరుల మనోభావాలను దెబ్బతీసే విధంగా పోస్టులు చేసే అవకాశం ఉన్నందున ప్రజలు అప్రమత్తంగా ఉండాలి.సోషల్ మీడియాలో వచ్చే సమాచారాన్ని చూసి సంయమనం పాటించాలని, సమాచారం నిజమా, అబద్ధమా అనే విషయాన్ని స్థానిక పోలీసులను సంప్రదించి నిర్ధారించుకోవాలని సూచించారు.
- ఎలాంటి ఇబ్బందులు తలెత్తినా వెంటనే డయల్-112కు లేదా స్థానిక పోలీసులను సంప్రదించాలి.
- సోషల్ మీడియాలో అసత్య ప్రచారాలు చేస్తూ మత ఘర్షణలకు, శాంతిభద్రతల సమస్యలకు కారణమయ్యే వారిపై చట్టపరంగా కఠిన చర్యలు తీసుకుంటామని సీపీ హెచ్చరించారు.

రామగుండం పోలీస్ కమిషనరేట్ పరిధిలో అన్ని మతాలకు సంబంధించిన సమస్యాత్మక ప్రాంతాలను గుర్తించి నిరంతరం నిఘా ఉంచాలని,ఎక్కడా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఉత్సవాలను సంతోషకర వాతావరణంలో నిర్వహించుకునేలా పటిష్ఠమైన పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేయాలని సీపీ అధికారులను ఆదేశించారు.

గణేష్ విగ్రహాల ఏర్పాటు నుంచి నిమజ్జనం వరకు ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా పోలీసులు సూచించిన నిబంధనలను ప్రతి ఒక్కరూ కచ్చితంగా పాటించాలని, శోభాయాత్ర సమయంలో పోలీస్ శాఖ రూపొందించిన రూట్ మ్యాప్‌ను తప్పనిసరిగా అనుసరించాలని, పోలీసులకు శాంతి కమిటీ సభ్యులు, ఉత్సవ కమిటీ నిర్వాహకులు పూర్తి సహకారం అందించాలని సీపీ కోరారు.

పండుగలో ఆనందం వెల్లివిరియాలి... విషాదానికి తావుండకూడదు. అందరం సమన్వయంతో, బాధ్యతాయుతంగా పనిచేసి ఎలాంటి అవాంఛనీయ సంఘటనలకు తావులేకుండా గణేష్ ఉత్సవాలను ప్రశాంతంగా, విజయవంతంగా నిర్వహించుకుందామని సీపీ అంబర్ కిషోర్ ఝూ పిలుపునిచ్చారు.

ఈ సమావేశంలో మంచిర్యాల డీసీపీ ఏ.భాస్కర్, అదనపు డీసీపీ (పరిపాలన) కె. శ్రీనివాస్,స్పెషల్ బ్రాంచ్ ఏసీపీ నాగేంద్ర గౌడ్, ఏసీపీలు ఏ. వెంకటేశ్వర్లు,

టీ.ప్రవీణ్ కుమార్, రామగుండం సీఐ కృష్ణ కుమార్, స్పెషల్ బ్రాంచ్ ఇన్‌స్పెక్టర్ భీమేష్, సైబర్ క్రైమ్ ఇన్‌స్పెక్టర్ శ్రీనివాస్, ఎస్ఐలు భూమేష్, చంద్రశేఖర్, సంధ్యారాణి, మండపాల నిర్వాహకులు, ఉత్సవ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# కొత్త కూరగాయల మార్కెట్ రోడ్ వెంటనే నిర్మించాలి

- మందులకని పోయి మాసికానికి వచ్చినట్టు ఉంది రామగుండం ఎమ్మెల్యే పాలన



జ్యోతి నగర్ ఎన్టిపిసి సెప్టెంబర్ 8 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్

భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ శివాజీ నగర్ శాఖ ఆధ్వర్యంలో కొత్త కూరగాయల మార్కెట్ సమీపంలో అసంపూర్ణంగా ఉన్న సిసి రోడ్డు నిర్మాణం వెంటనే పూర్తి చేయాలని డిమాండ్ చేశారు. సిపిఐ నాయకులు మంగళవారం వెజిటబుల్ మార్కెట్ సందర్శించారు. ఈ సందర్భంగా సిపిఐ ఫ్లోర్ లీడర్ మార్కపురి సూర్య, సిపిఐ నగర కార్యదర్శి కే కనకరాజు మాట్లాడుతూ "రామగుండం నియోజకవర్గంలో కానీ కార్పొరేషన్ లో గాని అభివృద్ధికి ఆమడు దూరంలో పనులు జరుగుతున్నాయని ఆరోపించారు. గోదావరిఖని ప్రాంతంలోని ప్రజలందరికీ ప్రత్యక్షంగా కూరగాయల మార్కెట్ కు రాకపోకలు ప్రతిరోజు ఉన్న సందర్భంలో ఈ రోడ్డు అసంపూర్తిగా ఉండటం వల్ల ప్రజలు అనేక ఇబ్బందులకు గురవుతున్నారని అన్నారు. రామగుండం ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ గారు ఉన్నటువంటి రోడ్లను ధ్వంసం చేసి నూతన రోడ్లు నిర్మిస్తామని చెప్పి వెళ్ళిపోతున్నారు తప్ప గత 1½ సంవత్సరం కాలంగా ఈ రోడ్డు ధ్వంసమై గుంతలు ఏర్పడి వర్షపు నీరు నిలువ ఉండడం వల్ల ప్రజలు అనారోగ్య పారిన పడే అవకాశాలు ఉన్నాయని అన్నారు. కోట్ల రూపాయలు వెచ్చించి నిర్మించిన అండర్ గ్రౌండ్ డ్రైనేజీ కుండీలు చాంబర్లు ఆరు నెలలు కాకముందుకే ధ్వంసమైన పద్ధతి చూస్తే ఎంత నాణ్యతతో నిర్మించారు స్పష్టంగా అర్థమవుతుందని విమర్శించారు. రామగుండం ఎమ్మెల్యే పద్ధతి చూస్తే వెనకటికి మందులకని పోయి మాసికానికి వచ్చిండు అన్నట్టు ఉందని ఎద్దేవా చేశారు. 800 కోట్లు తెచ్చి రామగుండాన్ని అభివృద్ధి చేస్తున్నానని ప్రగల్బాలు పలుకుతున్న ఎమ్మెల్యే, మేయర్ ఒక్కసారి ఆకాశం నుండి భూమి మీదకు వచ్చి కింద చూస్తే వాళ్ళు చేసే అభివృద్ధి కళ్ళకు కనబడుతుంది అని చెప్పి దుయ్యబట్టారు. రామగుండం కార్పొరేషన్ లో గత మూడు సంవత్సరాలుగా ఎక్కడ వేసిన గొంగళి అక్కడే ఉన్న చందంగా పనులు సాగుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. కొత్తకోరాల మార్కెట్ దగ్గర ఉన్న అసంపూర్ణ సిసి రోడ్డును వెంటనే నిర్మించడంతోపాటు కార్పొరేషన్ లో ఇప్పటివరకు అభివృద్ధి పేరుతో ధ్వంసం చేసిన సిసి రోడ్డులన్నీ వెంటనే నిర్మాణం చేయకపోతే మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయాన్ని ముట్టడిస్తామని హెచ్చరించారు. సిపిఐ శివాజీ నగర్ శాఖ కార్యదర్శి రాణవేణి సుధీర్ కుమార్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు గౌతమ్ గోవర్ధన్ సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు తాళ్లపల్లి మల్లయ్య సిపిఐ నాయకులు రేణిగుంట్ల ప్రీతం, పోతరాజు నాగరాజు, సాధుల శివ, షేక్ చాంద్, సదానందం తదితరులు పాల్గొన్నారు

## జాతీయస్థాయి పోటీల్లో సత్తా చాటిన డ్రాగన్ షోటోకాన్ విద్యార్థులు



జ్యోతినగర్, ఎన్టీపీసీ సెప్టెంబర్ 8 పెద్దపల్లి జిల్లా అక్షర: కర్నూలులోని పుష్పరాజ్ ఫంక్షన్ హాల్‌లో నిర్వహించిన 13వ జీకేఎంఎస్ జాతీయస్థాయి కరాటే పోటీల్లో గోదావరిఖనికి చెందిన డ్రాగన్ షోటోకాన్ కరాటే క్లబ్ విద్యార్థులు సత్తా చాటారు. దేశంలోని వివిధ రాష్ట్రాల నుంచి సుమారు 3,155 మంది క్రీడాకారులు పాల్గొన్న ఈ పోటీల్లో కాటా, కుమితే విభాగాల్లో ప్రతిభ కనబరిచి పలు పతకాలు సాధించారు.బ్లాక్ బెల్ట్ కాటా విభాగంలో టీ. జయ సాయి చరణ్, సహస్ర స్వర్ణ పతకాలు సాధించగా, స్పందన, వశికర్, సాయి రోషన్, ప్రణీత్, అశ్విత్ రెడ్డి రజత, కాంస్య పతకాలు సాధించారు. ఆల్ కలర్ బెల్ట్ కాటా విభాగంలో ఆయన్ష్, భార్గవ రామ, ఆదిత్రి స్వర్ణ పతకాలు సాధించగా, శ్రీ, నందన్, బి. సాత్విక్, హ్రీధ్య రెడ్డి, శర్వాణి రజత పతకాలు సాధించారు.బ్లాక్ బెల్ట్ కుమితే విభాగంలో టీ. జయ సాయి చరణ్, యజ్ఞశ్వర్ రెడ్డి, వశికర్ స్వర్ణ పతకాలు సాధించారు. ఆల్ కలర్ బెల్ట్ కుమితే విభాగంలో ఆయన్ష్, భార్గవ రామ, శైలందర్ స్వర్ణ పతకాలు సాధించగా, బి. సాత్విక్, ఆదిత్రి రజత పతకాలు సాధించారు. మిగిలిన విద్యార్థులు కాంస్య పతకాలు సాధించి తమ ప్రతిభను చాటారు.జాతీయస్థాయి పోటీల్లో పతకాలు సాధించిన విద్యార్థులను పోస్కాయ్ ఇండియా చీఫ్ రచ్చ శ్రీనుబాబు, జిల్లా కరాటే మాస్టర్లు, విద్యార్థుల తల్లిదండ్రులు, స్థానిక ప్రజాప్రతినిధులు అభినందించారు. కోచ్ పసునూటి చందు ఆధ్వర్యంలో విద్యార్థులు సాధించిన ఈ విజయంపై హర్షం వ్యక్తం చేశారు.

## 10న సర్వ సభ్య సమావేశం ఎంపీడీఓ



రాజన్న సిరిసిల్ల /ముస్తాబాద్ /సెప్టెంబర్ -08(అక్షరం న్యూస్ )

ఈనెల 10న ముస్తాబాద్ మండల పరిషత్ సాధారణ సర్వసభ్య సమావేశం నిర్వహించనున్నట్లు ఎంపీడీఓ లచ్చాలు మంగళవారం ఒక ప్రకటన లో తెలిపారు. ఆయన మాట్లాడుతూ ఈ సమావేశం ఆరోజు ఉదయం 10:30కు సమావేశం ప్రారంభమవుతుందని తెలిపారు.ఈ మేరకు అన్ని శాఖల మండల స్థాయి అధికారులు సమగ్ర అభివృద్ధి నివేదికలతో రావాలని సూచించారు.

## బాల్ బ్యాడ్మింటన్ క్రీడాకారులను ప్రోత్సహించిన ఏరియా ఇంజనీర్



జ్యోతి నగర్ ఎన్టిపిసి సెప్టెంబర్ 8 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్

సింగరేణి సంస్థ రామగుండం ఏరియా-1 పరిధిలో ఉద్యోగులకు నిర్వహిస్తున్న అంతర్గత బాల్ బ్యాడ్మింటన్ పోటీలు మంగళవారం ఉత్సాహంగా ప్రారంభమయ్యాయి. స్థానిక జవహర్ లాల్ నెహ్రూ స్టేడియం గ్రౌండ్ లో రెండవ రోజు నిర్వహిస్తున్న బాల్ బ్యాడ్మింటన్ పోటీలకు ఏరియా ఇంజనీర్ కాశీ విశ్వేశ్వర రావు ముఖ్య అతిథిగా హాజరై క్రీడాకారులను పరిచయం చేసుకుని, కరచాలనం చేస్తూ శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా ఏరియా ఇంజనీర్ మాట్లాడుతూ సింగరేణి ఉద్యోగులలో దాగి ఉన్న క్రీడా ప్రతిభను వెలికితీయడానికి, వారిలో క్రీడా స్ఫూర్తి, పెంపొందించడానికి యాజమాన్యం ప్రతి ఏటా క్రీడా పోటీలను నిర్వహిస్తోందన్నారు. ఉద్యోగ ఒత్తిడి నుండి ఉపశమనం పొంది శారీరక, మానసిక దృఢత్వాన్ని పొందడానికి క్రీడలు ఎంతో దోహదపడతాయన్నారు. పోటీల్లో పాల్గొన్న క్రీడాకారులందరూ క్రీడా స్ఫూర్తితో ఆడి విజయం సాధించాలని ఆకాంక్షించారు.

ఈ కార్యక్రమంలో స్పోర్ట్స్ గౌరవ కార్యదర్శి హనుమంతరావు, స్పోర్ట్స్ కోఆర్డినేటర్ గాండ్ల రాజయ్య వివిధ గనుల నుండి వచ్చిన బాల్ బ్యాడ్మింటన్ క్రీడాకారులు, ఉద్యోగులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## గూడెంలో అభివృద్ధి పనులను పరిశీలించిన జిల్లా కలెక్టర్

రాజన్న సిరిసిల్ల /ముస్తాబాద్, సెప్టెంబర్ -08(అక్షరం న్యూస్ )

ముస్తాబాద్ మండలంలోని గూడెం గ్రామంలో చేసిన పలు అభివృద్ధి పనులను జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ మంగళవారం పరిశీలించారు. ఈ సందర్భంగా గూడెంలో ఆరు బ్లాక్ లలో మొత్తం 48 ఇండ్లు జీ ప్లస్ విధానంలో ఇందిరమ్మ ఇండ్లు ఉండగా, జిల్లా కలెక్టర్ పరిశీలించి.. మొత్తం ఎన్ని కుటుంబాలు నివాసం ఉన్నాయి?సౌకర్యాలపై ఆరా తీశారు. డీఎంఎఫ్టీ నిధులతో చేపట్టిన అభివృద్ధి పనులను పరిశీలించారు. ఎంపీ ల్యాడ్స్ తో బోర్ వేయగా, జిల్లా కలెక్టర్ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో హౌసింగ్ పీడీ వెంకట మాధవ రావు, డీఈ సాజిద్, తహసీల్దార్ ఫారూఖ్, ఎంపీడీఓ లచ్చాలు, సర్పంచ్ శంకర్ తదితరులు పాల్గొన్నారు



## మహిళా ఎమ్మెల్యేలకు అవమానం తగదు

- సబితా ఇంద్రారెడ్డి, సునీతా లక్ష్మారెడ్డిలకు క్షమాపణ చెప్పాలి: మాజీ ఎమ్మెల్యే కోరుకంటి చందర్



జ్యోతినగర్, ఎన్టీపీసీ సెప్టెంబర్ 8 పెద్దపల్లి జిల్లా అక్షర న్యూస్ : శాసనసభలో మాజీ మంత్రులు, బీఆర్ఎస్ మహిళా ఎమ్మెల్యేలు సబితా ఇంద్రారెడ్డి, సునీతా లక్ష్మారెడ్డిల పట్ల కాంగ్రెస్ ప్రభుత్వం అవమానకరంగా వ్యవహరించిందని ఆరోపిస్తూ బీఆర్ఎస్ శ్రేణులు నిరసనకు దిగాయి. రామగుండం మాజీ ఎమ్మెల్యే కోరుకంటి చందర్ నాయకత్వంలో గోదావరిఖని మున్సిపల్ కార్పొరేషన్ చౌరస్తాలో మంగళవారం భారీ రాస్తారోకో నిర్వహించారు. కాంగ్రెస్ ప్రభుత్వ తీరుకు వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ, మహిళా ప్రజాప్రతినిధులకు క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు.ఈ సందర్భంగా కోరుకంటి చందర్ మాట్లాడుతూ, మహిళా ప్రజాప్రతినిధులకు కాంగ్రెస్ ప్రభుత్వం ఇస్తున్న గౌరవం ఇదేనా అని ప్రశ్నించారు. సీనియర్ నాయకురాళ్లు, మాజీ మంత్రుల పట్ల శాసనసభలో వ్యవహరించిన తీరు అహంకారపూరితంగా ఉందని విమర్శించారు. ప్రజాస్వామ్య విలువలకు విరుద్ధంగా వ్యవహరిస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వ తీరును ప్రజాస్వామ్యవాదులంతా ఖండించాలని పిలుపునిచ్చారు. సబితా ఇంద్రారెడ్డి, సునీతా లక్ష్మారెడ్డిలకు ప్రభుత్వం వెంటనే క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు కౌశిక హరి, వ్యాళ్ల హరీష్ రెడ్డి, మూల విజయ్ రెడ్డి, కరక పద్మజ శ్రీనివాస్, పోగుల వకుళ, సత్యవతి, మేకల సమ్మయ్య యాదవ్, మురళీధర్ రావు, తోకల రమేష్, తాళ్ల రాజయ్య, ఆముల నారాయణ, కార్పొరేటర్ నిమ్మరాజుల రవి తదితరులతో పాటు మండల, పట్టణ అధ్యక్షులు, పార్టీ ముఖ్య నాయకులు, మహిళా నాయకురాళ్లు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## కార్మికుల సొంతిల్లు అమలు కోసం సిఐటియు పోరాటం కొనసాగిస్తుంది

- కోల్ బెల్టు ఎమ్మెల్యేలు సొంతిల్లు అమలుపై అసెంబ్లీలో చర్చించాలి ఎన్నికల హామీలు నిలబెట్టుకోవాలిలి
- తుమ్మల రాజారెడ్డి రాష్ట్ర ప్రధాన కార్యదర్శిలి



జ్యోతి నగర్ ఎన్టిపిసి సెప్టెంబర్ 8 పెద్దపల్లి జిల్లా అక్షర న్యూస్

ఆర్జీవన్ లోని గుడ?క్టి -11 ఇంక్లైన్లో మంగళవారం ఉదయం 5 గంటలకు సింగరేణి కాలరీస్ ఎంప్లాయిస్ యూనియన్ సిఐటియు ఆధ్వర్యంలో జంగపల్లి మల్లేష్ అధ్యక్షతన గేట్ మీటింగ్ నిర్వహించడం జరిగింది. ముఖ్యఅతిథిగా హాజరైన తుమ్మల రాజారెడ్డి మాట్లాడుతూ. సింగరేణిలో కార్మికుల హామీలు అమలు చేయడంలో గుర్తింపు సంఘం విఫలమైందన్నారు. రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా సింగరేణి కార్మికులకు సొంతిల్లు అమలు చేస్తామని కోల్బెల్టు ప్రాంతంలోని ఎమ్మెల్యేలందరూ హామీలు ఇచ్చారు అసెంబ్లీ జరుగుతున్న సందర్భంగా చర్చించి హామీలు అమలుపరిచేందుకు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. సింగరేణి కాలరీస్ ఎంప్లాయిస్ యూనియన్ సిఐటియుగా గతంలో సింగరేణి యాజమాన్యంతో పాటు రాష్ట్ర ప్రభుత్వానికి వినతి పత్రాలు అందించడం జరిగిందని. ఎన్నికల ప్రచారంలో గోదావరిఖనిలో సీఎం రేవంత్ రెడ్డి గారికి కార్మికుల సొంతిల్లు పై వినీతి పత్రం అందించి వివరించడం జరిగిందని అప్పుడు సింగరేణి కార్మికులకు సొంతిల్లు అమలు చేసి తీరుతామని స్వయాన ముఖ్యమంత్రి హామీ ఇవ్వడం జరిగిందన్నారు. అలాగే సింగరేణి గుర్తింపు సంఘం ఎన్నికలలో అన్ని కార్మిక సంఘాలు హామీలు ఇచ్చినప్పటికీ నిలబెట్టుకోవడంలో గుర్తింపు ప్రాతినిధ్య సంఘాలు విఫలమయ్యాయని కార్మికుల సొంతిల్లు అమలు అయ్యేవరకు సిఐటియు పోరాటం కొనసాగిస్తుందని తెలియజేశారు ఈ కార్యక్రమంలో ఆర్జీవన్ కార్యదర్శి మెండె శ్రీనివాస్. జంగపల్లి మల్లేష్. పి వెంకటేష్ రెడ్డి. సిహెచ్ దేవేందర్. ముల్కల శ్రీకాంత్. గుండ్ల రమేష్. మహేందర్ రెడ్డి. శ్రీకాంత్. తిరుపతి. వెంకటేష్. సాయికిరణ్. సతీష్ చంద్ర. కిషోర్. అరుణ్ కుమార్. తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధ్యాయుల పనితీరుకే ఉత్తమ అవార్డు

- -సర్పంచ్ పల్లె ప్రతిమా పివి రావు



రామగిరి (పెద్దపల్లి జిల్) సెప్టెంబర్ 08 అక్షరం న్యూస్ :

ప్రభుత్వ పాఠశాలలో పనిచేసే ఉపాధ్యాయుల పనితీరికే జిల్లా స్థాయి ఉత్తమ అవార్డు వచ్చిందని సర్పంచ్ పల్లె ప్రతిమ పీవీ రావు,రామగిరి ఎంపీఓ మోతే సమ్మిరెడ్డి అన్నారు. రత్నాపూర్ గ్రామపంచాయతీ పరిధిలోని రాం నగర్ సెంటినరీ కాలనీ ప్రభుత్వ పాఠశాలలో ఉపాధ్యాయురాలు మారపల్లి ఈశ్వరుని మంగళవారం ఘనంగా సన్మానించారు. రాంనగర్ ప్రభుత్వ పాఠశాలలో గత కొన్ని సంవత్సరాలుగా పనిచేస్తూ పాఠశాల అభివృద్ధికి ఎంతో సేవలు అందించాలని వారు కొనియాడారు. సమాజంలో ఎవరి వృత్తిలో వారు తగినంతగా పనిచేస్తే దాని ఫలితం ఇలా అవార్డు రూపంలో ఉంటుందన్నారు. ప్రతి నిత్యం ఈ పాఠశాల అభివృద్ధికి సర్పంచ్ గా తమ వంతు సహకారం అందిస్తామని పల్లె ప్రతి మా పీవీరావు అన్నారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ బాద్రాపు ప్రవళిక ప్రశాంత్, వార్డు సభ్యులు అల్లి రమేష్ బత్తిని ప్రశాంత్,పున్నం మనితేజ, సెక్రెటరీ గంగుల సంతోష్, స్థానిక నాయకులు భోగే సతీష్, అమరగొండ శ్రీనివాస్, సుంచుల సుధాకర్,పిట్ల శేఖర్ పాల్గొన్నారు.

## నాగేపల్లి అభయాంజనేయ స్వామి ఆలయంలో ఆధ్యాత్మిక శోభ

-• శ్రావణమాస ప్రత్యేక పూజల్లో పాల్గొన్న మంథని బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు తొట్ల తిరుపతి యాదవ్



రామగిరి,పెద్దపెల్లి జిల్లా సెప్టెంబర్ 08 (అక్షరం న్యూస్):

రామగిరి మండలం నాగేపల్లి గ్రామంలోని శ్రీ అభయాంజనేయ స్వామి ఆలయంలో మంగళవారం శ్రావణమాసాన్ని పురస్కరించుకుని ప్రత్యేక పూజా కార్యక్రమాలు భక్తిశ్రద్ధలతో వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మంథని బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు తొట్ల తిరుపతి యాదవ్ హాజరై స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక అర్చనలు నిర్వహించారు. అనంతరం ఆలయంలో నిర్వహించిన అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా తొట్ల తిరుపతి యాదవ్ మాట్లాడుతూ.. శ్రీ అభయాంజనేయ స్వామి ఆశీస్సులు మంథని నియోజకవర్గ ప్రజలతో పాటు రాష్ట్ర ప్రజలందరిపై మెండుగా ఉండాలని ఆకాంక్షించారు. ప్రజలందరూ ఆయురారోగ్యాలతో, సిరిసంపదలతో వర్ధిల్లాలని, సమృద్ధిగా వర్షాలు కురిసి రైతులు పాడిపంటలతో సుభిక్షంగా ఉండాలని స్వామివారిని ప్రార్థించినట్లు తెలిపారు. ప్రతి ఏడాది భక్తిశ్రద్ధలతో ఆధ్యాత్మిక కార్యక్రమాలను నిర్వహిస్తున్న ఆలయ కమిటీ సభ్యులను, నాగేపల్లి గ్రామస్తులను ఆయన అభినందించారు.ఈ కార్యక్రమంలో పెద్దపల్లి జిల్లా కాంగ్రెస్ ఉపాధ్యక్షులు ఎల్లే రామ్మూర్తి, కార్యదర్శి రోడ్డ బాపన్న పటేల్, నాగేపల్లి సర్పంచ్ కొండవేన దివ్య సుధాకర్, రామగిరి మండల బీసీ సెల్ అధ్యక్షులు బండారి సదానందం, మాజీ సర్పంచ్ కొండవేన ఓదెలు, నాగేపల్లి గ్రామ శాఖ అధ్యక్షులు తీగల సదయ్య, లద్నాపూర్ మాజీ ఉప సర్పంచ్ తొగరి లింగయ్య, కాంగ్రెస్ నాయకులు గొల్లపల్లి రాజమల్లు, రామగిరి మండల ఆర్ఎంపీ-పీఎంపీ సంఘం అధ్యక్షులు బొద్దుల జగదీశ్వర్, లద్నాపూర్ కాంగ్రెస్ బీసీ సెల్ అధ్యక్షులు గిరవేన రాములు యాదవ్, వార్డు సభ్యులు మైలారపు అనిల్, పందుల సోమ్, కొండవీణా ప్రభాకర్, కాంగ్రెస్ నాయకులు చింతం మహేందర్, తొట్ల సదయ్య, జక్కుల వెంకటేష్, చింతం రామ్ చరణ్ తదితరులు, గ్రామస్తులు పాల్గొన్నారు.